THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోల్కొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

సంపుటి 18 సంచిక 239 | హైదరాబాదు ఆదివారం 12 సెప్టెంబర్ 1965 6 పేజీలు 10 పైసలు | స్థాపితం: 1926 రి. నెం. H 92

File Copy
Govt. Information Bureau

పోరాటు విరమణకు పాకిస్తాన్ చేసిన ప్రతిపాదన

కరాచి, సెప్టెంబరు 11

ఇండియా-పాకిస్తాన్ల మధ్య పోరాటాన్ని అంత మొందించుటకు సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌కు పాకిస్తాన్ మూడు అంశాల ప్రతిపాదనను చేసింది. దాని వివరాలు ఇవి:-

పూర్తి కాశ్మీర్ నుండి ఇండియా-పాకిస్తాన్ బలాలు వైదొలగాలి, ఆఫ్రో ఆసియా రాజ్యాల సమితి సైన్యం కాశ్మీర్‌లో ప్లెబిసైట్ జరిగే వరకు ఆ రాష్ట్ర భద్రతా వ్యవహారాల చూడాలి. కాశ్మీర్‌పై ఈ వరకు సమితి చేసిన తీర్మానాన్ని అనుసరించి మూడు నెలలలోగా కాశ్మీర్‌లో ప్లెబిసైట్ జరుగాలి.



లాహోర్ వైపు పాక్ ఘోర పరాజయాలు

శత్రు సైనిక వ్యూహం ఛిన్నాభిన్నం, పలువురు సైనికాధికారుల లొంగుబాటు

భారత సైనికుల పద ఘట్టనలో పచ్చడి పచ్చడవుతున్న పాక్ సైనికులు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

లాహోర్ విభాగంలో నేడు భారత సైన్యం భీకర సమరాన్ని సాగించి పాక్ యుద్ధ వ్యూహాన్ని ఛిన్నాభిన్నం చేసి ఒక మేజర్ జనరలును, ఒక బ్రిగేడియర్‌ను హతమార్చింది; 17అమెరికన్ పట్టన్ టాంకుల పట్టుకున్నది. ఇందులో రెంటిసిబ్బంది తెల్లజెండాలచూపి లొంగిపోయారు. మిగతా టాంకులలోని సైనికులు వానిని వదలి పారి పోయారు. మన సైన్యం చేతుల్లో మరో 12 పట్టన్ టాంకులు ధ్వంసం చేయబడ్డాయి.

ఇంకా మన దళాల చేతిలో నల్గురు పాక్ లెఫ్టినెంట్ కర్నల్‌లు, అర్గురు మేజర్‌లు, మరో ఆరుగురు సైనిక అధికారులు, పలువురు ఇతర హోదాలవారు మన సైన్యానికి లొంగిపోయారు.

పాకిస్తాన్ ప్రథమ సాయుధ శకటాల డివిజనుకు అధిపత్యం వహించిన ఒక మేజర్ జనరల్, ఆ డివిజనుకు చెందిన ఆర్టిలరీ యూనిటుకు అధిపత్యం వహించిన ఒక బ్రిగేడియర్ నేడు లాహోరులో సాగిన భీషణ సమరంలో భారత దళాల చేతులలో ప్రాణాలు వదిలారు.

పాక్ బ్రిగేడియర్ శవాన్ని మన దళాలు స్వాధీనం చేసుకొని తరాత యథోచితంగా సమాధిచేశాయి. పాక్ మేజర్ జనరల్ శవాన్ని మాతము తిరోగమిస్తున్న పాక్ దళాలు చేజిక్కించుకొని వెనక్కి పారిపోయాయి.

లాహోర్ సరిహద్దుపై పాక్-భారత్ దళాలకు మధ్య జరిగిన సమరంలో భారత దళాలు పాక్ దళాల నుండి 17 అమెరికన్ పట్టన్ ట్యాంకులను వశపరచుకున్నాయి. వీటిలో రెండు ట్యాంకులలో వున్న పాక్ సైనికులు తాము లొంగిపోతామని తమ ట్యాంకులపై తెల్ల జెండాలతో సూచించారు. ఇక మిగతా 15 ట్యాంకులలోని సైనికులు తమ వాహనాలను వదిలేసి పారిపోయారు.

అ తర్వాత లాహోర్ రంగంలోనే మరోచోట మన దళాలు మరో 12 పట్టన్ ట్యాంకులను ధ్వంసంచేశాయి.

ఇంతవరకు మన దళాలు మొత్తం 19 పట్టన్ ట్యాంకులను స్వాధీనము చేసుకున్నాయి. మొత్తం 170 ట్యాంకులను అయారంగాలలో మన దళాలు ధ్వంసం చేసివేశాయి.

సెప్టెంబరు 9 వరకు మన దళాలు మొత్తం 85 ట్యాంకులను నష్టపోయాయి.

లాహోర్ రంగంలోని వివిధ విభాగాలలో నేడు జరిగిన భయంకర పోరాటంలో నలుగురు పాక్ లెఫ్టినెంట్ కర్నల్‌లు, అరుగురు మేజర్లు, మిగతా అరుగురు అధికారులు ఇంకా ఇతర హోదాలలో వున్న యెంతో మంది సైనికులు మన దళాలకులొంగిపోయి ఖైదీలుగా చిక్కారు.

భారతదళాలు లాహోర్ రంగములోని వాఘా నదికి దక్షిణాన కాసుర్ వద్ద ఉత్తరాన మరో స్థావరంపై ఇతోధిక చిత్తస్థయిర్యంతో ముందుకుసాగి పోతున్నాయని అధికారప్రతినిధి వెల్లడించారు.

గత రాత్రి మన విమాన విధ్వంసక శతఘ్నులు ప్రేల్చివేసిన పాక్ విమానాల సంఖ్య ఎంతో ఆందోళన వేయడానికి వీలులేకుండావుంది. ఇంత వరకు మొత్తము 29 పాక్ విమానాలను మన దళాలు ధ్వంసీపటలం చేశాయి. పాక్ విమానాలనుమనవాళ్లుకూల్చేశారు

భారత విమానాలు ఇంత వరకు మొత్తం21పాక్ దళాలచే ధ్వంసంచేయబడినాయి. వాటిలో 4 సూపర్ సానిక్ 16 జెట్ విమానాలున్నాయి.

గత ఆగస్టు 5 నుండి ఇంతవరకు మన దళాలు మొత్తము 1500 మంది పాక్ సైనికులను హతమార్చినాయి. ఇప్పటికి ఈ యుద్ధములో అసువులు బాసిన మన భారత వీరులసంఖ్య 250.

ఊరి-పూంచ్‌లోని రెండు స్థావరాలకు మన దళాలు ఇప్పుడు సంబంధము ఏర్పర్చిన తర్వాత పాక్ దుండగులకు ఈ స్థావరాలు ఇక ముందు ఉపయోగపడకుండా జరిగింది.

ప్రస్తుతం వాఘా, ఖాలరా, కాసుర దగ్గర పోరాటము సాగుతూవుంది, నియాల్‌కోట్ ప్రాంతములో రెండు దళాల మధ్య భీషణ సమరం కొనసాగుతూనే వున్నది.

లాహోర్ రంగములో ప్రస్తుతము కొనసాగుతున్న తీవ్ర పోరాటములో మన దళాలు శత్రు సైనికులలో చాలా మందిని హత మార్చారు. మన దళాలు తమ స్థానాలను సుదృఢము చేసుకొని ముందుకు సాగుతూ లాహోరులోని ఎన్నో స్థావరాలను వశపరచుకున్నాయి.

ఇక ఊరి-పూంచ్‌లోని రెండు స్థావరాలను కలిపి పాక్ దుండగులకు ప్రవేశము కలగనీయకుండా మన దళాలు 150 చదరపుమైళ్ళు విస్తరించిన కీలక ప్రాంతాలను తమ కట్టుదిట్టాలలో ఉంచాయి. ఈ స్థావరాల నుండే మొదలు పాక్ దుండగులు జమ్మూలోకి ప్రవేశించారు.

ఇప్పుడు కాశ్మీరులోయ ప్రాంతంలోకి పాక్ దుండగులను అరికట్టడానికి అన్నిచర్యలు తీసుకున్నారు. ఈ ఊరి-పూంచ్ స్థావరాలనుండి పాక్ దుండగులకు ఆహారము - ఆయుధాలు సరఫరా అవుతూ ఉండేవి. ఈ స్థావరాల నుండి శ్రీనగర్, కాశ్మీర్ లోయకు చాలా దగ్గర దారి ఉన్నందువల్ల పాక్ దుండగులు పలుమార్లు సులభముగా దాడులు జరుపుతూ ఉండేవారు. ముఖ్యముగా గుల్ మార్గు ప్రాంతములోకి వీళ్ళుమరి తరచుగా చొచ్చుకొని వచ్చే వాళ్ళు. ఇప్పుడు ఈ స్థావరాల మధ్య మన దళాలు సంబంధాలు ఏర్పర్చి దుండగులకు ఉన్న ఆధారాన్ని దూరము చేశాయి.

ఆగస్టు 26 నుండి ఊరి - పూంచ్ విభాగముగూడా మన దళాలు విజయ పరంపరతో సాగిపోతూ హాజీ - పీర్ లోయ ప్రాంతములోని బెదోరే (12,880 అడుగుల ఎత్తు)లాంటి కీలక స్థావరాన్ని చేజిక్కించుకున్నాయి. ఈ ప్రాంతాలలోనే భారత దళాలకు ఎంతో మందుగుండు సామగ్రి - ఆయుధాలు ఇంకా ఇతర యుద్ధసామగ్రులు చేతికి అందాయి.

అరుగురి వ్యక్తుల అరెస్టు

జలపాయ్‌గురి, సెప్టెంబరు 11

భారత రక్షణ నిబంధనల క్రింద ఇక్కడ గతరాత్రి అరుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు.

ఈ అరెస్టు కాబడిన వారిలో ఒకతను మండల్ కాంగ్రెసు అధ్యక్షుడు మిగతావాళ్ళు తేయాకు పరిశ్రమతో సంబంధము ఉన్నవాళ్ళు.

భారతదేశానికి ఉథాంట్ ఆగమనం

పాకిస్తాన్‌లో తాము జరిపిన చర్చల వివరాలను వెల్లడించని వైనం

బొంబాయి, సెప్టెం 11

ఢిల్లీకి వెళుతూ ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంటు సెహరాన్‌లోని అమెరికా రాయబార కార్యాలయ ప్రత్యేక విమానంలో నేడు ఇచ్చటకు వచ్చారు.

విమానాశ్రయములో మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నాయక్ స్వాగతమిచ్చారు. వీరి రాకను పురస్కరించుకుని విమానాశ్రయానికి వచ్చిన ప్రజలు ఉథాంటు విమానముండి దిగగానే కరతాళధ్వనులతో ఆహ్వానించారు.

మీరు పాకిస్తాన్‌లో జరిపిన సంప్రదింపులు ఫలించాయా అని పత్రికా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సమాధానముచెబుతూ ఉథాంట్ 'భద్రతా సమితికి సమర్పించవలసిన నివేదికను తయారు చేయుటకు ఉపకరిస్తాయి అన్నారు.

మరొక ప్రశ్నకు సమాధానము చెబుతూ ఉథాంటు భద్రతా సమితి తీర్మానాలదృష్ట్యా నివేదికను సమితికి సమర్పించటం తమవిధి అని చెప్పారు.

వీరు ఈరాత్రి బొంబాయిలోవుండి రేపు ఉదయం ఢిల్లీ వెళతారు.

....

బెర్లిన్‌లో భారత శిల్ప ప్రదర్శనం

బెర్లిన్, సెప్టెం 11

ప్రఖ్యాత భారతశిల్ప అమరనాథ్ సెగాల్ విశిష్టశిల్పకళా ఖండాల ప్రదర్శనం ఒకటి ఇటీవల ఇక్కడ జరిగింది. నాలుగు వారాలపాటు కొనసాగిన ఈ ప్రదర్శనానికి డిప్యూటీ మేయర్ హెర్ హెన్రీ ఆల్‌బర్ట్ ప్రారంభోత్సవం చేశారు. భారతీయశిల్పకళ ఉత్తమ కళావైదగ్ధ్యంచే ఉద్దీపనపొంది సౌందర్యాన్ని ఈ విధంగా మనకు అందిస్తున్నది. తరతరాలనుండి త్యాగశీలురయిన భారతీయ కళాకారులు, వారి ఘనత వారసత్వమైన హస్తకళలలో కృషిచేసి అలౌకిక సౌందర్యానందాన్ని దానిప్రయోజనాన్ని సాధించారు, అని ప్రశంసించారొక ప్రఖ్యాత కళా విమర్శకులు. ఈ ప్రదర్శనలో 40 కాంస్య విగ్రహాలను, కొన్నిమృణ్మయ శిల్పాలను ప్రదర్శించారు.

శ్రీ నందా తదితరులకు కొద్దిలో తప్పిన ప్రమాదం

అమృత్‌సర్, సెప్టెం 11

వాఘా విభాగములోని ఘురాంధా సరిహద్దు పోలీసు స్టేషన్ సమీపంలో నేడు కేంద్ర హోం మంత్రి శ్రీ జి. ఎల్. నందాకారు వేగంగా వెడుతున్నప్పుడు 50 గజాల దూరములో ఒక ఫిరంగి గుండు పడింది.

ఈ ఘటనలోనే కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్, పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ రాంకిషన్, రాష్ట్రహోంమంత్రి శ్రీ దర్బారా సింగ్, రవాణా మంత్రి శ్రీ గురుదయాల్ సింగ్ ధిల్లన్ కూడా వున్నారు.

ఎవరూ గాయపడలేదు.

నేటి సాయంత్రం ఇక్కడ విలేఖరులతో ముచ్చటిస్తూ శ్రీ నందా పై విషయాన్ని వెల్లడించారు.

యుద్ధరంగములో శ్రీయుతులు నందా, కామరాజ్‌లు

వీరోచితంగా పోరాడుతున్న జవాన్‌ల అభినందన

కొత్తఢిల్లీ, సెప్టెం 11

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ హోం మంత్రి శ్రీ నందాతో కలసి వాఘా సరిహద్దునుదాటి యుద్ధరంగాన్ని చూచివచ్చారు. రంగంలోని మన జవాన్‌లు ధైర్యస్థయిర్యాలను వీరు ఉగ్గడించి వారిని అభినందించారు.

ఉభయులూ అమృత్‌సర్ కూడా వెళ్ళారు. నేటి ఉదయం రెండు పాకిస్తాన్ సోబ్రెట్ విమానాలను కూల్చిన సైనికులను వీరు అభినందించారు. ఇంతవరకూ మన సైనికులు ఈనగరంపై ఎగిరిన శత్రువిమానాల్లో ఎనిమిదింటిని కూల్చారు.

ఇండోనీషియా రాయబార కార్యాలయం ముందు విద్యార్థుల ప్రదర్శన

న్యూఢిల్లీ, సెప్టెం 11

ఇండోనీషియాలోని భారత రాయబార కార్యాలయాన్ని ధ్వంసంచేసి, జాతీయ పతాకాన్ని అవమానపరచినందుకు ప్రతీకారంగా, 5000 మంది విద్యార్థులు నేడు ఇండోనీషియా రాయబార కార్యాలయం ముందు ప్రదర్శనలు జరిపారు.

విద్యార్థులుకార్యాలయ భవనంలో ప్రవేశించకుండా పోలీసులు అటకాయించారు. ఈ సందర్భంలో జరిగిన రభసలో అరుగురు విద్యార్థులు, 20 మందిపోలీసులు గాయపడ్డారు.

ఉథాంట్ ప్రతిపాదనలను సాదరంగా పరిశీలిస్తాం

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ప్రకటన; దేశ ప్రజలకు సందేశం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11

"ఈ నాడు మనదేశం అతి విషమ పరిస్థితిలో వున్న ఈ సమయములో ఈ ప్రసంగం చేస్తున్నాను. మనం అతివిచారముతో ఈపోరాటాన్నిసాగిస్తున్నాం. నిరాశ నిస్పృహలకు లోను కాకుండా సహన శీలంద్వారానే మనం అభివృద్ధి పొందగలమని మనకు తెలుసు. అని జాతి నుద్దేశించి చేసిన ప్రసంగములో రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ వివరించారు.

ఈపోరాటం మనకు తప్పనిసరి అయింది. ఎందుచేత నంటే జమ్మూ, కాశ్మీర్‌లో వ్యాయబద్ధంగా ఏర్పడిన ప్రభుత్వాన్ని బలప్రయోగముద్వారా కూలదోసే ఉద్దేశముతో పాకిస్తాన్ ఆగస్టు 5వ తేదీనుంచి నిరంతరముగా హింసాత్మక చర్యలను జరుపుచున్నది. యునైటెడ్ నేషన్స్ ప్రధాన కార్యదర్శి, యునైటెడ్ నేషన్సు పరిశీలకబృందం ఈ విషయాన్ని గుర్తించారు.

ఈ పోరాటాన్ని విస్తరింప చేయాలన్న ఉద్దేశం మనకు సుతరామూలేదు ప్రతిదళంలోనూ ఈ పోరాటాన్ని విస్తరింపచేయడానికి పాకిస్తానే ముందడుగు వేసింది. యునైటెడ్ నేషన్సు ప్రధాన కార్యదర్శి ఉథాంట్ యునైటెడ్ నేషన్సు సెప్టెంబరు 6వ తేదీన చేసిన తీర్మానాలనుసరించి పరిష్కారము కుదర్చడానికి ప్రయత్నిస్తున్నారు భారత దేశం పాకిస్తాను మధ్య శాంతి తిరిగి నెలకొనడానికి తోడ్పడే ఎట్టి సూచనలనైనా హృదయపూర్వకంగా పరిశీలించడానికి భారత దేశం సిద్ధంగా ఉందని నేను హామీ యిస్తున్నాను. కాశ్మీరులోకి సాయుధ దుండగులను పాకిస్తాన్ దండు పంపడముతోనే ఈ సంఘర్షణ ప్రారంభమైంది. పాకిస్తాన్ వారిని ఉపసంహరించుకోవాలి. అంతేకాదు పాకిస్తాన్ రెగ్యులర్ సైన్యాలను, కవచ దళాలను కూడా ఉపసంహరించుకోవాలి. కాశ్మీరుపైకి మునుముందు ఇదే విధంగా పాకిస్తాన్ దురాక్రమణ జరపకుండా భద్రతా సంఘం కట్టుదిట్టం చేయాలి.

ఈ విపత్కర సమయంలో మనలో మనకుగల విభేదాలన్నీ విస్మరించి కులరాజకీయ దురభిమానాలకు స్వస్తి చెప్పి నూటికి నూరుపాళ్ళూ భారతీయులుగా వ్యవహరిస్తున్నందుకు నేనేగాక మీరందరూ కూడా ఎంతో సంతోషిస్తున్నారని నాకుతెలుసు. పంజాబీ సుబాకోసం నిరసన వ్రతం ప్రారంభించిన సిక్కు నాయకుడు సంత్‌ఫతేసింగ్ తన ఉపవాస దీక్షను వాయిదా వేశారు. మనదేశంలో గౌరవప్రదమైన పౌరులుగా జీవితం సాగిస్తున్న ముస్లిములు కోట్ల మంది వున్నారు. ఇంచుమించుగా అన్ని ముస్లిం సంస్థలూ పార్లమెంటులోని ముస్లిం సభ్యులూ కన్యాకుమారినుంచి శ్రీనగర్ వరకూ భారతదేశములోవున్న యావన్మంది ముస్లింలూ ఈ విషయంలో భారత ప్రభుత్వాన్ని అభినందించి తమ భక్తివిధేయతలను ప్రదర్శించారు.

లాహోర్‌లో కర్ఫ్యూ

న్యూఢిల్లీ, సెప్టెం 11

లాహోర్ పురపాలక హద్దులలో, పరిసర ప్రాంతాలలో మోడల్ టవున్, యూనివర్సిటీక్యాంపస్ మొదలయిన ప్రాంతాలలో నేటి సాయంత్రంనుండి ఉదయందాకా లాహోర్ జిల్లా మేజిస్ట్రేటు కర్ఫ్యూ విధించాడని పాక్ రేడియో ప్రకటించింది.

పౌరులనందరిని ఇళ్ళల్లోనే వుండి పోవలసిందని ఆజ్ఞలు జారీచేశారు.

న్యాయసమ్మతమైన ప్రతిపాదనలపైనే సంప్రదింపులు

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, సెప్టెం11

న్యాయసమ్మతమైన ప్రతిపాదనలను ఉథాంటు ప్రతిపాదిస్తే, సంతసించదగిన విషయమేనని చెబుతూ, ముందుఏమిజరుగుతుందో ఇప్పుడే చెప్పలేము అని భారత ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి అన్నారు. కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సాధారణ సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ పరిస్థితి ఇంకా గడ్డుగానే ఉన్నదని, కృత నిశ్చయంతోనూ, నిబ్బరముతోనూ దీనిని ఎదుర్కొనవలెనని చెప్పారు.

కాశ్మీరు రంగంలో మన సేనలు చెప్పదగిన విజయాన్ని సాధించాయని. మన సైనికులు వీరోచితంగా పోరాడుతున్నారని రక్షణ మంత్రి శ్రీ చ్యవన్ వివరించారు.

ఉథాంట్ దౌత్యం విషయం ప్రస్తావించి శాంతుల విరమణ రేఖను గూర్చి మాత్రమే మనం ఆలోచించకూడదని, ఆగస్టు 5వ తేదీ నుండి జరిగినదానిని పరిశీలించాలని ప్రధాని అన్నారు.

పాకిస్తాన్ దురాక్రమణ చర్యలవల్లనే, ఏవిధంగా భారత దేశం యుద్ధములో దిగవలసి వచ్చిందో శ్రీశాస్త్రి వివరించారు.

ఈ క్లిష్టపరిస్థితులలో మతసామరస్య రక్షణకు ఎంతప్రాధాన్యమున్నదీ వివరిస్తూ, రెండు దేశాల మధ్య పోరాటము అంటే రెండు మతాల వారి మధ్య పోరాటం కాదన్నారు. అన్ని మతాలవారు దేశరక్షణకృషిలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుతయుద్ధాన్ని ప్రపంచ యుద్ధముగా మార్చ పాకిస్తాన్ యత్నం

సోవియట్ ప్రధానికి భారత రాయబారి శ్రీ కౌల్ వివరణ

మాస్కో, సెప్టెం 11

భారత-పాకిస్తాన్ తాజాయుద్ధ పరిస్థితిని, భారత రాయబారి శ్రీకౌల్ సోవియట్ ప్రధాని కోసిగిన్‌కు వివరించారు.

సెంటో రాజ్యాల సహకారాన్ని, ఇతర మిత్రదేశాల సహాయాన్ని కోరటము ద్వారా పాకిస్తాన్ యుద్ధాన్ని ప్రపంచ యుద్ధంగా మార్చాలని కుట్ర పన్నుతున్నదని, అందుచేత ఈ యుద్ధాన్ని ఉభయ దేశాల మధ్యమాత్రమే జరిగే యుద్ధంగా పరిగణించ వీలులేదని భారత రాయబారి వివరించినట్లు తెలుస్తున్నది.

అస్సాంలో గాలిగుమ్మట సైనికులు దింటంద్వారా ఈ రంగము లో నూ యుద్ధాన్ని ప్రజ్వలింప చేయ పాకిస్తాన్ యత్నిస్తున్నదనికూడా వీరుకోసిగిన్‌కు వివరించినట్లు విశ్వసింప బడుతున్నది.

యుద్ధవిస్తరణ అవాంఛనీయ పరిణామమనిచెబుతూ,సోవియట్ ప్రధాని, ఉభయపక్షాలు శాంతులు విరమించి, యుద్ధ ప్రజ్వలనకు పూర్వం ఉన్నస్థానాలకు ఉపసంహరించుకోవాలని సూచించినట్లు తెలుస్తున్నది.

సోవియట్ ఉథాంట్ శాంతిదౌత్యాన్ని అనంతరం జరపదలచుకున్నది సంప్రదింపుల భారతరాయబారి, సోవియటు వైఖరి చాలా సహాయకారిగా ను నిర్మాణాత్మకంగానూ ఉన్నదని అన్నారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్

హెడ్డాఫీసు

గన్‌ఫౌండ్రి : హైదరాబాద్—ఆం.ప్ర

టెండర్ నోటీస్

రామచంద్రాపురంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచి బిల్డింగ్ నిర్మాణానికి పీల్డుచెందర్లు కోరబడుచున్నవి.

2. టెండర్లు నిర్ణీతఫారములలో చీఫ్ అకౌంటెంట్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, హైదరాబాద్-ఆం.ప్ర. అడ్రసుచేసి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, గన్‌ఫౌండ్రి హైదరాబాద్ ఆవరణలో సూపరింటెండెంట్ కార్యాలయములో 27-9-1965 సా॥ 3-0 గం॥ లోపు అందజేయవలెను. పీల్డుకవరుపైన "రామచంద్రాపురంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచిబిల్డింగ్ నిర్మాణానికి టెండర్" అని పేర్కొనవలెను.

3. టెండర్లు హైదరాబాద్, గన్‌ఫౌండ్రి లోని బ్యాంక్ హెడ్డాఫీసు నందు చీఫ్ అకౌంటెంట్ సమక్షంలో 28-9-1965 సా॥ 3-30 కు తెరువబడును.

4. టెండర్ల వెంట కోరబడిన ధరావతు పైకం క్రింద, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ పేర రు. 2,500/- లకు (క్రాస్డు) డిమాండ్ డ్రాఫ్టు జతపరుచవలెను. టెండర్లు తెరచిన తేదీ నుండి ఒక నెల రోజులలోపు పైకం వాపసుకు దరఖాస్తులు పంపినట్టి గెలుపొందని టెండర్ దార్లకు యీ పైకం వాపసు యివ్వబడును.

5. టెండర్ షెడ్యూల్స్, ప్లాన్స్ సెట్స్, సూపరింటెండెంట్ ప్రెమిసెస్ డిపార్టుమెంట్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ హెడ్డాఫీసు, గన్‌ఫౌండ్రి హైదరాబాద్- ఆం.ప్ర. నుండి సెట్టుకు రు. 20/- చెల్లించి పనివేళలలో పొందవచ్చును.

ఆర్. జీవనాథ్‌రావు

తేది: 9-9-1965. చీఫ్ అకౌంటెంట్

ప్రకటన

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్

బ్రాంచీ

రామన్నపేటలో

(నల్గొండ జిల్లా, ఆంధ్రప్రదేశ్)

15-9-1965 న

ప్రారంభించబడును

కొత్త

చీ టీ లు

దీర్ఘ కాలిక చీటీలు

నెలలు 50 సభ్యులు

నెలసరి చందా	చీటీ మొత్తము
రు. 200	రు. 10000
రు. 100	రు. 5000
రు. 50	రు. 2500
రు. 30	రు. 1500
రు. 20	రు. 1000

స్వల్పకాలిక చీటీలు

నెలలు 25 సభ్యులు

నెలసరి చందా	చీటీ మొత్తము
రు. 50	రు. 1250
రు. 30	రు. 750
రు. 20	రు. 500

నేడే చేరండి!

మా ర్గ ద ర్శి

చిట్ ఫండ్ ప్రయివేట్ లిమిటెడ్

అలీ సెంటర్, హైదరాబాద్-1.

ఫోన్: 46225

(Kiron.)

హైదరాబాద్ వచ్చినప్పుడు

లక్కీలాడ్జిలో వుండండి

కోల్సావాడి, బేగంబజార్,

హైదరాబాద్-(ఆం. ప్ర.)

ఉస్మానియా ఆస్పత్రి, విక్టోరియా ప్రసూతిశాలకు అతిసమీపంలో గలదు కొత్తభవనంలో మంచి వాతావరణతో సరసమైన రేట్లకు అందమైన గదులు.

(A. A)

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో 414 అరెస్టులు

బొంబాయిలో 130 మంది నిర్బంధం

కలకత్తా, సెప్టెం 11

లోకసభలోని స్వతంత్ర ముస్లిం సభ్యుడు సయ్యద్ అబ్దుల్లాను భారత రక్షణ నిబంధల క్రింద నిన్ననిర్బంధించారు.

బొంబాయిలో

బొంబాయిలో కూడా గత 24 గంటల్లో 100 మందికిపైగా నిర్బంధించబడ్డారు. వారిలో 88 గురు పాకిస్థానీయులు. వీరు నగరంలోని వివిధ సంస్థలలో ఉద్యోగాల్లో ఉన్నారు. అరెస్టయిన 40 మంది భారతీయుల్లో ఇరువురు స్త్రీలు కూడా ఉన్నారు.

మహారాష్ట్ర హోం మంత్రి శ్రీ పి. ఎస్. దేశాయి గత రాత్రి రెండుగంటల పాటునగరంలో పర్యటించి బ్లాక్‌అవుట్ నిబంధనల్ని ఉల్లంఘించినందుకు ముగ్గురు అరెస్టు చేయించారు. మరో 12 మంది పెర్లు నమోదు చేయించారు.

పశ్చిమ బెంగాల్ అతటా భారత రక్షణ నిబంధనలు పశ్చిమ బెంగాల్ భద్రతా చట్టాల క్రింద మొత్తం 414 మందిని నిర్బంధించినట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి తెలిపారు. వీరిలో ఇరువురు కౌన్సిలర్లు, ఒక మాజీ కాంగ్రెస్ శాసనసభ్యుడు కూడా ఉన్నారట. కొందరు అనుమానితులవద్ద కొన్ని డాక్యుమెంట్లు దొరికాయి.

ఉస్మానియా ఆవరణలో అయూబ్ దిష్టిబొమ్మ దగ్ధం

హైదరాబాద్, సెప్టెం 11

వ్యాయశాస్త్ర కళాశాల విద్యార్థులు పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఆఖాన్ దిష్టిబొమ్మ నొకదానివిశ్వవిద్యాలయ వరణలో నిన్న ఉదయం దగ్ధం చేశారు. ఈబొమ్మకాలుతుండగా విద్యార్థులు పాకిస్తాన్ సగ్గ దురాక్రమణను నిరసిస్తూ నినాదములు చేశారు.

తదుపరి విద్యార్థులు సమావేశమై పాకిస్తాన్ దురాక్రమణను ఎదుర్కొనుటలో ప్రభుత్వపు కృషికి తామందరూ ఐకమత్యతతో మద్దతు నిస్తామని ఒక తీర్మానము చేశారు.

వారి కళాశాల ప్రారంభోత్సవము ఖర్చులను తగ్గించి ఆ ద్రవ్యమును రక్షణనిధికి విరాళముగానివ్వ నిశ్చయించారు.

పాకిస్తాన్‌కు టర్కీ ఆయుధ సామగ్రి

అంకారా, సెప్టెం 11

ఉభయ దేశాల మధ్య చేసుకున్న వ్యాపార ఒప్పందంక్రింద టర్కీ పాకిస్తాన్‌కు ఆయుధాల రవాణాను త్వరితం చేస్తున్నది.

చాంద్ర విశ్వావసు సం॥
భాద్రపద కృష్ణ పాడ్యమి
ఉ 6-22 ఉత్తరాభాద్ర రా 11-39
ఉప 8-14 మొ: 9-57 వరకు
అశూన్యశయన వ్రతం
[శాలివాహన శకము: 21-6-1887]
12-9-1965 ఆదివారము

చాంద్ర విశ్వావసు సం॥
భాద్రపద కృష్ణ విదియ
ఉ 7-19 రేవతి రా 12-59
పవ 12-18 మొ: 1-59 వరకు
ఉత్తరకార్తె ఉండ్రాళ్ళతద్దె
[శాలివాహనశకము: 22-6-1887]
13-9-1965 సోమవారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

12 సెప్టెంబరు 1965 ఆదివారం

ధైర్యం సడలిపోయిన పాకిస్తాన్

—o—

మన దేశం మీద దురాక్రమణకు పూనుకున్న పాకిస్తాన్‌కు యెవరయినా ఆయుధ సహాయం చేసినచో దానిని తీవ్రమైన శత్రుచర్యగా, విరోధ చర్యగా పరిగణించగలమని విదేశ వ్యవహారాల శాఖామంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ మొన్న లోకసభలో ప్రకటించినారు. ఈ విషయములో అనుమానాలకు గాని, సందేహాలకు గాని తావులేదని, పాకిస్తాన్‌కు యితరులు ఆయుధ సహాయము చేసినచో దానిని శత్రుచర్యగా భావించడమన్నది మన దేశపు స్పష్టమైన విధానమని విదేశ వ్యవహారాల మంత్రి సర్దార్ సర్వణ్ సింగ్ లోకసభలో వెల్లడించినారు. ఇండోనీషియా రాజధాని జకార్తాలో భారత రాయబారి కార్యాలయం మీద రెండురోజుల క్రిందట జరిగిన దుండగాలపట్ల సభ్యులు అందోళన వ్యక్తము చేసిన సందర్భాన మాట్లాడుచు సర్దార్ స్వరణ్ సింగ్ యీ విషయాన్ని ప్రకటించినారు. ఇండోనీషియా రాజధాని జకార్తాలో జరిగిన భారత వ్యతిరేక సంఘటనలు నిజంగా అందోళనకరమైనవి; యీ సంఘటనలలో ఇండోనీషియా కమ్యూనిస్టు పార్టీ చేయి ఉన్నదని మనకు అధికార సమాచారము అందినట్లు విదేశ వ్యవహారాల శాఖామంత్రి శ్రీ స్వరణ్ సింగ్ తెలిపినారు.

పాకిస్తాన్ మొదటి నుండి మన దేశానికి వ్యతిరేకముగా తీవ్రమైన విద్వేష ప్రచారాన్ని కొనసాగించుచున్నది. పాకిస్తాన్ యెడతెగకుండా కొనసాగించుచున్న దుష్ప్రచారము ఫలితముగా కొన్ని దేశాలలోని కొన్ని వర్గాలు మన దేశముపట్ల దురభిప్రాయాలను యేర్పరచుకున్నవని చెప్పక తప్పదు. ప్రస్తుతము మన రెండు దేశాలమధ్య జరుగుచున్న తీవ్రమైన పోరాటములో పాకిస్తాన్‌కు చావుదెబ్బలు తగులుచున్నవి. రోజుటికిరోజు అందుచున్న వార్తల ప్రకారము పాకిస్తాన్ రక్షణ బలాలు యెక్కడికక్కడ కుప్పకూలిపోవుచున్నవి గడచిన పదిరోజుల సమరములోనే పాకిస్తాన్ వైమానిక బలములోని అయిదింట ఒక వంతు భాగము నాశనమయిపోయిన దని పాశ్చాత్య సైనిక పర్యవేక్షకులు అంచనా వేసినట్లు ఒక వార్త; యీ కారణాలవలన పాకిస్తాన్ పాలకుల, పాకిస్తాన్ సైన్యాల ధైర్యము సన్నగిల్లిపోయినదని, భీతావహులయిన పాకిస్తాన్ పాలకులు ఉన్మాదముతో సైనికాధికారులమీద విరుచుకపడుచున్నారని మరి కొన్ని వార్తలు వినడుచున్నవి. మొత్తము మీద, భారత సైనిక వీరుల ప్రభంజన పురోగమనం వలన పాకిస్తాన్ పాలకుల గుండెలు అదరిపోయినవని. సైనిక విషయాలలో పాకిస్తాన్ మనకంటె బలమైనదని, పాకిస్తాన్ వైమానిక బలము మరింత సమర్థవంతమయినదని కొందరు యిన్నాళ్ళ నుండి కల్పించి పెట్టిన ప్రచారపు తెరలు యీ పదిరోజులలో మంచుపొగవలె విడిపోయినవి.

గట్టి దెబ్బతిని, ధైర్యము లోపించిన పాకిస్తాన్ పరదేశాల సహాయముకొరకు ప్రార్థనలు జరుపుచున్నది; భారతదేశము మీద విద్వేషముతో, మన పట్ల శత్రుభావముతో కొన్ని దేశాలు పాకిస్తాన్‌కు సహాయము చేయవలెనని కుతూహల పడుచున్నవి; యీ దేశాలలో ముఖ్యమైనవి కమ్యూనిస్టు చైనా, ఇండోనీషియా, టర్కీ, ఇరాన్ మొదలయినవి. పాకిస్తాన్ మీద ప్రేమాభిమానాలతోగాని, గౌరవముతో గాని యీ దేశాలు పాకిస్తాన్‌కు సానుభూతి చూపడము లేదు. పాకిస్తాన్ ద్వారా భారతదేశము మీద దెబ్బతీయవలెనని కమ్యూనిస్టు చైనా, ఇండోనీషియాల పన్నాగము. అందువలన కమ్యూనిస్టు చైనా, ఇండోనీషియాలు పాకిస్తాన్‌కు ధైర్యాన్ని, ఉత్సాహాన్ని, ఉద్రేకాన్ని కలిగించడానికి ప్రయత్నించగలవు. పాకిస్తాన్ పక్షాన యీ కుటిల దేశాలు భారత వ్యతిరేక ప్రచారాన్ని గూడా చేయగలవు; పెకింగ్ యిప్పటికే విద్వేష ప్రచారాన్ని జరుపుచున్నది. అందువలన పాకిస్తాన్‌కు సైనిక సహాయము చేసెడి దేశాలను శత్రుదేశాలుగా భావించడముతోపాటు పాకిస్తాన్ దుష్ప్రచారాన్ని గట్టిగా తట్టుకొనడము గూడా చాల అవసరము.

ఫెరోజ్‌పూర్ వద్ద శత్రువుల తరిమివేత

15 పట్టాన్ టాంకులు మన సేనల వశం: మరో 12 టాంకులు ధ్వంసం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

ఫెరోజ్‌పూరు రంగములో తీవ్రముగా ప్రతిఘటిస్తూ ముందుకు వచ్చిన శత్రు సేనల్ని భారత లక్షణ దళాలు ఎదుర్కొని వెనుకకు తరిమి వేశాయి. ఈ సంఘర్షణలో పలువురు పాక్ సైనికులు హతులయ్యారు. ఈ రంగములో 15 పట్టాన్ టాంకుల్ని మనవారు వశము చేసుకున్నారు, మరో 12 టాంకులు చెడగొట్ట బడ్డాయి.

లాహోర్, సైల్‌కోట రంగాల్లో భారీయుద్ధము సాగుతున్నది.

పాకిస్తానీ దళాలు బాఘా పరిసరాలలో ఎక్కడా లేనేలేవని నేడు అధికార ప్రతినిధి తెలియజేశారు బాఘా వద్ద పాక్ సేనలు ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేసుకున్నాయన్న వార్తను ఆయన ఖండించారు.

శ్రీనగర్ పై నేటి ఉదయం రెండు పాకిస్తానీ విమానాలు ఎగిరాయి. మన విమాన విధ్వంసక ఫిరంగులు వాటిని చెడగొట్టాయి.

కచ్‌రాన్ ప్రాంతంలో కాలువలు తెగగొడుతున్నారట

కచ్‌రాన్ ప్రాంతములో పాకిస్తానీ సేనలు అమానుష వైఖరులనుకూడా ప్రదర్శిస్తున్నాయి. ఆ ప్రాంతమంతా నీట మునిగి పోవడానికిగాను, నీటి పట్టాలు సరిగా అందకుండడానికి గాను అక్కడి కాల్వలను, చెరువుల్ని తెగగొట్టి నీటిని మైదానాల్లోకి విడుస్తున్నాయని వార్తలు చేరాయి.

ఆదంపూరుమీద బాంబు ప్రయోగం

పాకిస్తాన్ విమానాలు రెండేసి, మూడేసి, నాలుగేసి కలిసి జట్టుగా వచ్చి ఆదంపూర్ విమానాశ్రయము మీద గతరాత్రి దాడి జరిపి బాంబులు వేశాయని పంజాబ్ ప్రభుత్వ ప్రతినిధి నేడు విలేఖరులకు తెలియజేశారు. ఈ బాంబులన్నీ సమీపనగల పొలాలలో పడ్డాయి. ఒక్కటి మాత్రము కొన్ని ఇండ్లమీద పడడమువల్ల కలుగు చనిపోయారు, మరో ఐదుగురు గాయపడ్డారనీకూడా ప్రసత్య ప్రతినిధి వెల్లడించారు.

మరోబాంబు హోషియార్‌పూర్ జిల్లాకు అనుకొనిఉన్న ఒకగ్రామంలోని బాలికల ఉన్నతపాఠశాలభవనం మీద పడిందనీ ఒకబాలిక గాయపడిందనీకూడా తెలుపబడింది

పఠాన్‌కోటవద్ద రాత్రి రెండు మూడుపార్లు పాకిస్థాన్ విమానాలు దాడిజరిపాయి. ఈఉదయంకూడా మరోప్రయత్నంజరిగింది. నష్టమేమీ సంభవించలేదు.

ఫెరోజ్‌పూర్ కు రిమైళ్ళ దూరాన గల హుస్సేనీ వాలాప్రాంతంమీద అర్ధరాత్రి పాకిస్థానీబాంబింగ్ హెచ్చింది.

ఫెరోజ్‌పూర్ జిల్లాలోని భటిండా ప్రాంతంమీద బాంబింగ్ గతరాత్రి అధికమయ్యాయి. భటిండాలో ఒకరు చనిపోయారు. కొన్నిఇండ్లు దెబ్బతిన్నాయి.

ధర్మశాలసమీపాన బాంబింగ్

కాంగ్రాపర్వత ప్రదేశాన్ని తూలోని ధర్మశాలసమీపాన యోక్‌వద్ద పాకిస్థాన్‌విమానాలు గతరాత్రి ఈఉదయము బాంబులువేశాయి. నాల్గు బాంబులు ఒకసరస్సులో పడ్డాయి. మరోటి ఒకగ్రామంపై పడింది ఒకరు చనిపోయారు మరిముగ్గురు గాయపడ్డారు. నాల్గు ఇండ్లుకూడా చెడిపోయాయి.

పారాటూపర్ల క్షమార్పణ

చండీగఢ్ ప్రాంతంలో దారితప్పిన పారాటూపర్ల వద్దగల ఆయుధాలన్నీ మనవారు వశపరచుకొన్నారు. పారాటూపర్లు తమను క్షమించాల్సిందిగా బతిమిలాడుతున్నారని అధికారప్రతినిధి అన్నారు.

జమ్మూమీద దాడి

జమ్మూ నగరంమీద గతరాత్రి మూడుసార్లు దాడిజరిగింది 10 దుకాణాలు, ఇండ్లు దెబ్బతిన్నాయి. ఒక పోలీసుకేంద్రంకూడా దెబ్బతిన్నది. ఉద్దంపూర్ ప్రాంతంలో దాడిప్రయత్నాన్ని మనసేనలు భగ్నపరిచాయి.

జైసల్మేర్ సరిహద్దుల్లో (రాజస్థాన్) పాకిస్తాన్‌దళాలు మనపోలీసుకేంద్రాల మీద భారీదాడులు సాగిస్తున్నాయి. రాజస్థాన్ పోలీసులు తగురీతిని ఎదుర్కొంటున్నారని అధికార ప్రతినిధి వెల్లడించారు.

భారత దేశము యెడల రష్యా మిత్రభావం

ప్రెజ్నేవ్‌కు భారత రాయబారి ధన్యవాదాలు

మాస్కో, సెప్టెంబరు 11

క్రెమిలిన్‌లో జరిగిన సోవియట్-రొమేనియన్ మైత్రి సమావేశములో కామ్రేడ్ భారత-సోవియట్ మైత్రీత్వంమీద చెప్పిన విషయాలు, హృదయపూర్వకంగా చెప్పినవేనని సోవియట్ కమ్యూనిస్టుపార్టి ప్రథమ కార్యదర్శి లియోనిడ్ బ్రెజ్నేవ్ మాస్కోలోని భారత రాయబారి శ్రీ కౌల్‌కు చెప్పినట్లు తెలుస్తున్నది. క్రెమిలిన్ సభలో నీరుచేసిన ఉపన్యాసానికి ధన్యవాదాలు తెలువబోయిన శ్రీ కౌల్‌తో బ్రెజ్నేవ్ ఈ విషయం చెప్పినట్లు భావించబడుతున్నది.

చైనాకు కడుపు మంట

భారత-పాకిస్తాన్‌లలో దాడి చేసిన దెవరో, దాడికి గురైనదెవరో సోవియట్ గుర్తించలేక పోవటాన్ని చైనా విమర్శించింది. నవచైనాదాన్తా సంస్థ విడుదల చేసిన ప్రకటనలో, కాశ్మీర్‌లో భారత ప్రభుత్వ దురాక్రమణ విధానాన్ని సోవియటు వాయకులు ఎపుడూ సమర్థిస్తూనే వున్నారని విమర్శించింది.

ఇండియాపట్లనే సింగపూర్ ప్రధాని పూర్తి సానుభూతి

సింగపూర్, సెప్టెం 11

పాకిస్తాన్‌తో సంఘర్షణలో తన సానుభూతి భారతదేశం పక్కనే ఉంటుందని సింగపూర్ ప్రధాని లీక్వాన్‌యూ అన్నాడు.

బ్రిటిష్ టెలివిజన్ విలేఖరితో మాట్లాడుతూ లీ ఈ సంఘర్షణలోని బాగోగులతో తనకు నిమిత్తం లేని భారతదేశం తమ మిత్రదేశమని అన్నాడు. సింగపూర్‌ను గుర్తించిన తొలి అరోపియేతర కామన్వెల్తు దేశం భారతదేశం అని పేర్కొంటూ లీ పాకిస్తాన్ ఇప్పటికీ సింగపూర్‌ను గుర్తించనందుకు విచారం వ్యక్తం చేశాడు.

కమ్యూనిస్టు డిటెన్యూ శ్రీ డి. గోవిందరాజులుకు అనారోగ్యం

హైదరాబాదు, సెప్టెంబర్ 11

ప్రస్తుతం విశాఖపట్నం జైలులో ఉన్న శాసనమండలి కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ డి. గోవిందరాజులు బబ్బుపడినందున శస్త్ర చికిత్సకొరకు జైలు వైద్యులతో చేర్చారు.

తూర్పురంగంలో కూడా పాక్ దుస్సాహసాలు

గౌహతి, బ్రహ్మపుత్ర వంతెనలపై దాడి ఉద్దేశం

పరిస్థితి తీవ్రతరం కావించబడుతున్నట్లు అస్సాం ముఖ్యమంత్రి ప్రకటన

షిల్లాంగ్, సెప్టెం 11

భారత-తూర్పుపాకిస్తాను సరిహద్దులల్లో కూడా పాకిస్తాను తీవ్రమయిన వైమానిక చర్యలు ప్రారంభించింది. గాలిగుమ్మట సైనికులను మన భూభాగంలో ప్రవేశపెడుతున్నది. సరిహద్దు మీదుగా మన భూభాగము మీదకు కాల్పులు సాగిస్తున్నది.

అధికారవర్గాల వారు పరిస్థితి తీవ్రస్థాయికి వస్తున్నట్లు వర్ణిస్తున్నారు.

గతరాత్రి రెండు పాకిస్తాన్ విమానాలు గౌహతి విమానాశ్రయంమీద, బ్రహ్మపుత్రా రైలురోడ్డువంతెనమీద ఎగిరి ఆ ప్రాంతాలలో బాంబులువేయ ప్రయత్నించాయి.

అవి తమ దుష్ట కార్యానికి ఉపక్రమించక పూర్వమే వైమానిక శత్రువులు తీవ్రముగా కాల్పులు జరిపి వాటిని తరిమివేశాయి.

నేటి ఉదయం ఒకపాకిస్తాన్ బాంబరు విమానం గౌహతి విమానాశ్రయం మీద, వంతెన మీద బాంబులు వేయ ప్రయత్నించింది. కాని మనవైమానిక శత్రువులు దానిని పారదోలాయి.

శాసనసభలో అస్సాం ముఖ్యమంత్రి ప్రకటన

గౌహతి, షిల్లాంగు నగరాల మీద నిన్నరాత్రి, నేటి ఉదయం శత్రువిమానాలు ఎగిరినట్లు అస్సాం శాసనసభలో ముఖ్యమంత్రి చాలిహా ధ్రువపరిచారు కీలక ప్రాంతాల మీద బాంబులు వేసి, విధ్వంసకులను గాలి గుమ్మటాలలో దింపటమే శత్రులక్ష్యమని వివరించారు

అకాశంలో 200-800 గాలి బెలూనుల వంటి వికనుపించాయన్న విషయాన్ని ఉటంకించి ముఖ్యమంత్రి అవి వైమానిక శత్రువులు శత్రు విమానాలను తప్పుముటకు కాల్చివగుడ్లని వైమానిక దళంవారు ధ్రువపరచారని అన్నారు. శత్రువు గాలిగుమ్మటంలో తమ సైనికులను దింపినట్లు కూడా మాము అనుమానిస్తున్నామని, వీరిని హతమార్చేందుకు తగిన చర్యలు గైకొనబడుతున్నాయని శ్రీ చాలిహా వివరించారు.

వింత వస్తువులు ఆకాశం నుండి క్రిందకు దిగుతున్నట్లు షిల్లాంగ్ మార్కెట్‌వద్ద నున్నవారికి కనుపించినట్లు చెబుతున్నారు.

అనుమానించదగిన వ్యక్తులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు తెలియ జేయాలని ప్రజలకు పోలీసులు విజ్ఞప్తి చేశారు.

గతరాత్రి తొలిసారి షిల్లాంగులో వైమానికదాడి హెచ్చరిక జరిగింది. వెంటనే ప్రజలంతా రక్షణస్థావరాల్లోదాగారు. విద్యుత్సరఫరా వెంటనేఆపివేయబడింది.

అస్సాం శాసనసభా సమావేశాలు వారముదినాలు ముందుగానే నేడు వాయిదా వేయబడ్డాయి. శాసనసభ్యులు తమతమ నియోజక వర్గాలలో ప్రజలకు పాకిస్తాన్ దురాక్రమణ ఎత్తులను గురించి మన దళాల సన్నాహాలగురించి ప్రజల కర్తవ్యాన్ని గురించి తెలియజెప్పడానికి పర్యటించేఅవకాశముకోసం అసెంబ్లీని వాయిదావేశారు.

జమ్మూ రంగంలో భారత సేనల పురోగమనం

సెప్టెంబరు 11 ఎనిమిదవ తేదీన జమ్మూ రంగములో సరిహద్దులను అధిగమించి పాకిస్తాన్ భూభాగంలో ప్రవేశించిన భారతసైనికులు పురోగమిస్తున్నట్లు వార్తలు అందుతున్నాయి.

భారతదేశముపై దాడులుసాగించుటకు శత్రువుకు ఉపయోగ పడుతున్న స్థావరాలను మన భద్రతా దళాలు స్వాధీనము చేసుకొన్నాయి. యివి శత్రు భూభాగాలలో ఉన్నాయి. ఆయుధాలు, మందుగుండు సామగ్రి, ఇతర పరికరాలు పెద్దయెత్తున మన సైనికుల వశమయినాయి. యుద్ధంలో శత్రుసైనిక బెటాలియన్ ఒకటి నాశనమయింది. ట్రాకుల నాశనము చేసే శతఘ్నులు రెండు. అమెరికా తయారీ వాహనాలు, పలురకాల మెషిన్ గన్‌లు, వైర్‌లెస్ సెట్లు మన సైనికుల వశమయినాయి.

పాకిస్తాన్ విధ్వంసక చర్యల రుజువులు

యుద్ధములో చనిపోయిన పాకిస్తాన్ మేజర్ డైరీ ఒకటి మన సైనికులకు దొరికింది. జమ్మూలో దొంగతనముగా ప్రవేశించిన విధ్వంసకుల తర్ఫీదు, కదలికలకు సంబంధించిన వివరాలు ఈ డైరీలో వున్నాయి.

ఈ పాకిస్తానీ స్థావరాన్ని తీవ్రతర

నిజామాబాదు, ఆదిలాబాదులలో స్వల్ప సంఘటనలు

హైద్రాబాదు నగరంలో పరిపూర్ణ ప్రశాంతత: భద్రతా కృషిని గురించి ఐ. జి. పి. వివరణ

(మా విలేఖరి)

హైదరాబాదు, సెప్టెం 11

నిన్న సాయంత్రం నిజామాబాద్, ఆదిలాబాదు పట్టణాల్లో స్వల్పమైన సంఘటనలు జరిగాయి. పోలీసు రక్షణ దళాలు వెంటనే పంపబడినాయనీ నేడు పరిస్థితి ప్రశాంతంగానే ఉన్నదని రాష్ట్ర పోలీసు ఇన్స్‌పెక్టర్ జనరల్ శ్రీ ఎ. కె. కె. నంబియార్ నేడు తెలియజేశారు.

రాష్ట్ర హోం మంత్రి మీరహ్మదలీ ఖాన్ కూడా ఇప్పుడు నిజామాబాదులోనే ఉన్నారు.

నిజామాబాదులో నిన్నసాయంత్రం ఒక ఊరేగింపు సందర్భంగా అలజడి ప్రారంభమైంది. పోలీసులు వెంటనే జోక్యం కల్పించుకొని అందర్నీ చెదరగొట్టారు హైదరాబాదునుండి కూడా భారీ యెత్తున రక్షణ దళాలు పంపబడ్డాయి. పరిస్థితి ఇప్పుడు ప్రశాంతంగానే ఉంది.

నిన్న సాయంత్రమే ఆదిలాబాదులో కూడా ఒక ఊరేగింపు సందర్భంగా రాళ్ళు రువ్వుకొనడం, స్వల్ప మైన రౌడీ చర్యలు జరిగాయి. కొన్ని గుడిసెలు తగులపెట్టబడ్డాయి. బాదాపు 14 మంది గాయపడ్డారు. పోలీసులు అన్నిని చెదరగొట్టే నిమిత్తం కాన్పు వాయువును ప్రయోగించారు. ఒక బాలుడు చనిపోయినట్లు తెలుస్తున్నది. నగరం ఇప్పుడు ప్రశాంతంగానే ఉంది.

హైదరాబాదులో వర్షాట్లు

ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా హైదరాబాదు నికింద్రాబాదు పట్టణాలలో 24 గంటలూ పోలీసు సంచార గస్తీ ఏర్పాట్లు జరిగినట్లు నగరంలో ప్రశాంతత పరిపోషింపబడుతున్నట్లు ఐ. జి. పి. నేడు తెలియజేశారు.

పాతనగరం ప్రాంతంలో ఒక పోలీస్ కంట్రోల్ రూం ఏర్పాటుచేయబడింది. పాతనగరంలో నేగస్తీ నిమిత్తం 15 పోలీసు బృందాలు నియుక్తమైనాయని కూడా ఆయన చెప్పారు.

నగరంలో మారణాయుధాల లైసెన్సులున్నవారు 8 వేలపైచిలుకు ఉన్నారనీ వారందరినీ తమ తమ ఆయుధాలను దగ్గరి పోలీసు స్టేషన్‌లో అప్పగించవలసిందని విజ్ఞప్తి చేస్తున్నామనికూడా శ్రీ నంబియార్ అన్నారు.

హైదరాబాదు నగరంలో 878, జిల్లాల్లో 111 మంది పాకిస్తానీలున్నట్లు ఆయన ఒక ప్రశ్నకు జవాబిచ్చారు.

ప్రధాన కీలక కేంద్రాలన్నీ కాపలా కాయబడుతున్నాయని కూడా ఐ. జి. పి. వివరించారు.

టాంజానియా అధ్యక్షుని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెం 11

ఇండియా-పాకిస్తాన్‌లు శాంతిని విడనాడి యుద్ధానికి పూనుకొని కష్టాలకు గురికాకుండా ఉభయదేశాలూ యుద్ధాన్ని నిలిపి వేయాల్సిందిగా టాంజానియా అధ్యక్షుడు జూలియస్ నైరేరే ప్రధాని శ్రీ శాస్త్రికి, ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్‌లకు విజ్ఞప్తి సందేశం పంపాడు.

ప్రేక్షకులకు గమనిక

రేపటినుండి ఆటల వేళలు

ప్రభాత్ — హైదరాబాద్

ప్యారడైజ్ — నికింద్రాబాద్

రాజలక్ష్మి ప్రొడక్షన్స్:

వీరాభిమన్యు

ఉ॥ 11-30, 2-30, 6-30

నేడే చూడండి — నేడే చూడండి

గౌరి ప్రొడక్షన్స్ వారి:

ఆకాశరామన్న

డైరెక్షన్: జి విశ్వనాథం — సంగీతం: కోదండపాణి

తా: శాంతారావు, రాజశ్రీ, రాజనాల, వాడశ్రీ, ఎల్. విజయలక్ష్మి, మీనాకుమారి.

నూర్‌మహల్ — అంబర్‌పేట — అమర్ టాకీస్ — చిక్కలగూడ

ప్రతిరోజు 8 ఆటలు: 12-15, 4-00, 7-45.

2 వ వారం దిల్‌ఖుష్ - బోధన్

3 వ వారం నరసింహా — నాగార్జునసాగర్ — తీరందాజ్ — కరీంనగర్

—పూర్ణా పిక్చర్స్ రిలీజ్

16 వ సోలో వారం

జగపతి పిక్చర్స్:

అంతస్తులు

రాహత్ ముషీరాబాద్

ఆటలు: 12-35, 4-15, 8-00

రేపటినుండి: 3 ఆటలు: 4-15, 8-00

—జాతీయ రిలీజ్

అతిప్రియమైన శ్రీశ్రీనివాసమందిరం ఆచ్ఛాటనిర్మాణం చుట్టోదలచియున్నారు. పేద భక్తులందఱ ఆర్థిక స్తోమత లేనందున శ్రీవారి సంకల్పము, పూర్తిచేయుటకొరకు శ్రీనివాసమందిర నిర్మాణనిమిత్తమై ప్రతిపక్షములు ఆర్థికస్తోమత గల ప్రముఖులకు అందింపనయినవి. విజ్ఞప్తిపత్రములు సర్వజనులకందించే స్థితి లేనందున తమ సహాయము కోరవలసివచ్చియున్నది. శ్రీవారిపైన సంపూర్ణ భక్తి విశ్వాసములు గల పుణ్యాత్ములు శ్రీవారి ప్రీత్యర్థం శ్రీశ్రీనివాస మందిర నిర్మాణమునకు యథోచితముగా ధనసహాయము చేయుదురన్న విశ్వాసము కలిగియున్నాను. ఇట్లు

టి. కాశీనాథ్

కరీంనగర్ జిల్లా కరీంనగర్ జిల్లా

పాత్యగంధంలో ముద్దారాతసాలు

అయ్యా!

ముద్దారాతసాలు 11వ తరగతి (హెచ్.ఎస్.సి.) తెలుగు ఉపవాచకములో చాలాసార్లు దొర్లినవి. ఇవి అమృతప్పులో లేక సంపాదకులు చేసిన తప్పులో తెలియరాకుంది. (ఉపవాచకము పేరు (లక్ష్మీనివాసదాసు) మచ్చుకకొన్ని క్రిందఉదహరిస్తున్నాము:-

1. అన్వేషణ (178వ పేజీలో 11వ పంక్తి), 2. ఉపనిషత్తు (181వ పేజీలో 11వ పంక్తి), 3. ధోరణి (124వ పేజీలో 11వ పంక్తి), 4. సర్వేశ్వరా! (124వ పేజీలో 16వ పంక్తి), 5. ప్రయత్నము (183వ పేజీలో 2వ పంక్తి), 6. యోధాగ్రేసులు (150వ పేజీలో 22వ పంక్తి), 7. దర్బారులో (148వ పేజీలో 18వ పంక్తి).

పైన చెప్పిన అమృతప్పుల వంటివి ఈ ఉపవాచకములో కోకొల్లలుగా ఉన్నాయి. అసలే ఈనాటి విద్యార్థులకు తగినంత మాతృభాషాజ్ఞానంలేదు. దానికితోడు ఇటువంటి ముద్దారాతసాలు వారి మనస్సులపై మరింత దురభిప్రాయం కలిగిస్తాయి. కనీసము పుస్తకము చివర తప్పొప్పుల పట్టిక ప్రచురిస్తే సమంజసముగా ఉండేది. ఇటువంటి అమృతప్పులు జరుగకుండా ద్వితీయముద్రణలో జాగ్రత్త పడుతారని ప్రచురణకర్తల నుండి ఆశిస్తున్నాము. ఇట్లు

శ్రీకంటిసుబ్రహ్మణ్యం

శ్రీకంటి సత్యనారాయణ

హైద్రాబాదు (ఆం.ప్ర.)

లేఖావళి

చక్కపల్లి గ్రామ శ్రీ శ్రీనివాస మందిరం

అయ్యా!

సుప్రసిద్ధమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రము వేములవాడకు అతి సన్నిహితంగానుండుచక్కపల్లి గ్రామం (తిరిపిల్ల తాలూకా కరీంనగర్) లో శ్రీ తిరుమలేశ్వరుడైన శ్రీవెంకటేశ్వరుడు తన నిర్హేతుక కృపచే తన భక్తుల యొక్క మనోరథేష్టమును నెరవేర్చుటకొరకై కొలది రోజుల క్రితము అర్ధరాత్రివేళ జ్యోతిస్వరూపుడై వెళ్లి స్వామివారిని పేర్చిచే ఒక భక్తుని గృహమునందు అంతర్హితుడైనది ఒక ప్రత్యక్ష నిదర్శనము. అప్పటి నుండి అచటి భక్తులు అట్టి స్థానము భగవత్ప్రీతి పాత్రమని భావించి శ్రీవారికి అతిప్రియమైన శ్రీశ్రీనివాసమందిరం ఆచ్ఛాటని నిర్మాణం చుట్టోదలచియున్నారు. పేద భక్తులందఱ ఆర్థిక స్తోమత లేనందున శ్రీవారి సంకల్పము, పూర్తిచేయుటకొరకు శ్రీనివాసమందిర నిర్మాణనిమిత్తమై ప్రతిపక్షములు ఆర్థికస్తోమత గల ప్రముఖులకు అందింపనయినవి. విజ్ఞప్తిపత్రములు సర్వజనులకందించే స్థితి లేనందున తమ సహాయము కోరవలసివచ్చియున్నది. శ్రీవారిపైన సంపూర్ణ భక్తి విశ్వాసములు గల పుణ్యాత్ములు శ్రీవారి ప్రీత్యర్థం శ్రీశ్రీనివాస మందిర నిర్మాణమునకు యథోచితముగా ధనసహాయము చేయుదురన్న విశ్వాసము కలిగియున్నాను. ఇట్లు

టి. కాశీనాథ్

కరీంనగర్ జిల్లా కరీంనగర్ జిల్లా

గోలకొండ పత్రిక వ్యాసానుబంధం

12—9—1965 ఆదివారము

భారత దేశము: ప్రపంచ వైజ్ఞానిక సంస్థ

భారత దేశమూ, ప్రపంచ వైజ్ఞానిక సంస్థా (యునైటెడ్ నేషన్సు విద్యా, వైజ్ఞానిక, సాంస్కృతిక సంస్థ) ఒక దానికొకటి ఎంతో ఋణపడివున్నాయని చెప్పాలి, యునైటెడ్ నేషన్సుకు దెందిన ఈ ప్రత్యేక సంస్థ యేర్పాటయినప్పటినుంచీ భారత దేశానికి దీనిలో సభ్యత్వం ఉంది. ప్రపంచ వైజ్ఞానిక సంస్థ నిర్వహించే పనుల ప్రాముఖ్యాన్ని భారతదేశం అతినుంచీగుర్తించింది. అందుచేతనే, ఈ సంస్థ నిర్వాహక వర్గంలో ప్రముఖులయిన భారతీయులను ఈ దేశపు ప్రతినిధులుగా నియమించటం జరిగింది. డా॥ యస్. రాధాకృష్ణన్, సర్ ఆర్కాట్ లక్ష్మణస్వామి మొదలియార్, డా॥ జకీర్ హుసేన్, శ్రీమతి హన్సా మెహత, శ్రీమతి ఇందిరాగాంధీ ప్రభృతులు ఈ నిర్వాహక వర్గంలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించారు. ప్రస్తుతం దీనిలో శ్రీ ప్రేమ్‌కార్పాల్ భారత ప్రతినిధిగా వున్నారు.

ప్రపంచ వైజ్ఞానిక సంస్థ సర్వసభ్య సమావేశం ఆసియాలో మొట్టమొదటి సారి 1956లో, భారతదేశంలోనే జరిగింది. మౌలానా ఆజాద్ దీనికి అధ్యక్షత వహించారు. "విద్యా, వైజ్ఞానిక, సాంస్కృతికాభివృద్ధిద్వారా వివిధ దేశాలమధ్య సహకార సమన్వయాలను పెంపొందించుట వలన ప్రపంచంలో శాంతి భద్రతలకు దోహద మొసగే" లక్ష్యంతో కృషి చేస్తున్న, ఈ ప్రపంచ వైజ్ఞానిక సంస్థ కార్యకలాపాలతో ప్రథమమంత్రి శ్రీ నెహ్రూ ప్రత్యేక ఉత్సాహాన్ని ప్రదర్శించారు.

డాక్టర్ ఎ. జి. ఎవ్‌స్టాఫ్

ప్రపంచ వైజ్ఞానిక సంస్థ ఏం చేస్తున్నదో చెప్పాలంటే, భారత ప్రభుత్వం సహకారంతో ఈ సంస్థ నిర్వహిస్తున్న వివిధ కార్యకలాపాలనే దృష్టాంతాలుగా పేర్కొనవచ్చు. ఆర్థికసాంఘికాభివృద్ధి కార్యకలాపాలకు దోహద మొసగటమే ప్రపంచ వైజ్ఞానిక సంస్థ ఇతర దేశాలలో లాగానే ఈ దేశంలో కూడా కర్తవ్యంగా పెట్టుకుంది.

వివిధ ప్రాంతీయ కార్యక్రమాలను అమలు పరచటానికి ప్రపంచ వైజ్ఞానిక సంస్థ ఈదేశాన్నే కేంద్రంగా యేర్పరచుకుంది. దీనికి భౌగోళిక, సాంకేతిక సంబంధమైన కారణాలు న్నాయి. దక్షిణ ఆసియా వైజ్ఞానిక సహకార కార్యాలయం మొదలయినవి ఈ దేశంలో యేర్పాటు చేయబడినాయి.

ప్రపంచ వైజ్ఞానిక సంస్థ సభ్య దేశాలకు సమకూర్చే సేవా సహకారాలను మూడు వర్గాల క్రిందకు విభజించవచ్చు. ఈ సంస్థ స్వయంగా నిర్వహించే కార్యకలాపాలు, యునైటెడ్ నేషన్సు సాంకేతిక సహాయం విస్తరణ కార్యక్రమము, యునైటెడ్ నేషన్సు ప్రత్యేక నిధి పథకాలు (ప్రపంచ వైజ్ఞానిక సంస్థ వీటిని నిర్వహిస్తుంది) ఇవే ఈ మూడు వర్గాలు.

ప్రపంచ వైజ్ఞానిక సంస్థ ఈ దేశములో విస్తృత కార్యక్రమాన్నొకదాన్ని అమలు పరచింది. ఇతర దేశాలలో ఈ సంస్థ అమలు పరచిన కార్యక్రమాలకంటే ఇది చాలా పెద్దది. కాంగోలో గూడా ఈ సంస్థ అత్యవసర కార్యక్రమాన్నొకదాన్ని అమలు పరచింది.

ఈ సంవత్సరారంభం వరకు ప్రపంచ వైజ్ఞానిక సంస్థ ఈ దేశానికి 850 మంది అంతర్జాతీయ నిపుణులను సహాయముగా పంపింది, భారతీయులు విదేశాలలో విద్యాభ్యాసం కొనసాగించటానికి 190 ఫెలోషిప్పులు మంజూరు చేసింది. 145 లక్షల డాలర్లు ఖరీదుచేసే వైజ్ఞానిక పరికరాలనూ ఇతరవస్తువులను సమకూర్చింది.

ప్రపంచ వైజ్ఞానిక సంస్థ విధానాలు కార్యక్రమాలు అమలు పరచటంలో సహాయపడటానికి భారత ప్రభుత్వం ఈ సంస్థ సహకారంతో, జాతీయ సంఘాన్నొకదాన్ని యేర్పాటుచేసింది. ప్రభుత్వ ప్రతినిధులు, వివిధ బచ్చిక సంస్థల ప్రతినిధులు దీనిలో సభ్యులు వైజ్ఞానిక సంస్థ కృషిలో ప్రజలకు ఉత్సాహం పెంపొందించడములోనూ దాని కార్యకలాపాలను ప్రజలు అధికముగా బలపరచేట్లు చేయటము లోనూ యీ సంఘం సహాయ పడుతుంది. అంతేగాకుండా, ప్రపంచ వైజ్ఞానిక సంస్థా, విద్యా, వైజ్ఞానిక, సాంస్కృతికాభివృద్ధికి పాటుపడే సంస్థల మధ్య అనుసంధాన సంస్థగా గూడా ఈ సంఘం పనిచేస్తుంది.

విద్యా విషయములో ప్రపంచ వైజ్ఞానిక సంస్థ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది. అందుచేతనే, భారత ప్రభుత్వ అభ్యర్థన ననుసరించి విద్యా వ్యవహారాల సంఘములో పనిచేయటానికి ఈ సంస్థ జపాన్, ఫ్రాన్సు, రష్యాలనుంచి ముగ్గురు విద్యావేత్తలను పంపింది.

బొంబాయిలో యేర్పాటు చేయబడిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ భారత దేశం ప్రపంచ వైజ్ఞానిక సంస్థ మధ్య సహకారానికి మరో ఉదాహరణ. భారత దేశం, ప్రపంచ వైజ్ఞానిక సంస్థ, రష్యాలమధ్య జరిగిన ఒప్పందం ప్రకారం ఈ సంస్థ యేర్పాటయింది. అరేళ్ళ క్రిందట అడ్డిగా వున్న ఈ పాఠ్యాంశం ఇప్పుడు విశ్వవిద్యాలయ నగరంగా అభివృద్ధి చెందింది.

విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘం బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాస్ ఉస్మానియా విశ్వవిద్యాలయాలలో విజ్ఞాన శాస్త్రాలకు సంబంధించిన వేర్వేరు విభాగాలలో ఉన్నత విద్యాధ్యయనానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి ప్రపంచ వైజ్ఞానిక సంస్థ సహాయం చేస్తుంది.

సెకండరీ పాఠశాలలలో విజ్ఞాన శాస్త్రం, గణిత శాస్త్ర బోధనా పద్ధతులను మెరుగుపరిచేందుకుగాని విద్యా పరిశోధన, శిక్షణ జాతీయ మండలి విజ్ఞాన శాస్త్ర విభాగములో కలిసి పనిచేయటానికి ప్రపంచ వైజ్ఞానిక సంస్థ పదిమంది నిపుణులను పంపవలసి వుంది.

భారత ప్రభుత్వం యునైటెడ్ నేషన్సు ప్రత్యేకనిధి, సమష్టిగా డబ్బు సమకూరుస్తున్న అరు అభివృద్ధి పథకాలకు గూడా ఈ సంస్థ సహాయము చేస్తున్నది. ఇవి సాంకేతిక వైజ్ఞానికాభివృద్ధికి ఉద్దేశించ బడినవి.

వివిధరంగాలలో పరిశీలనలు జరపటము, గోష్ఠులు యేర్పాటుచేయటం, తరగతులు నిర్వహించటం మొదలైన విషయాలలోగూడా ప్రపంచ వైజ్ఞానికసంస్థ భారతప్రభుత్వంతో సహకరిస్తున్నది.

ఈసంస్థ ఈదేశంలో నిర్వహిస్తున్న ఈ కార్యకలాపాలన్నీ ఈసంస్థశాఖలూ ప్రపంచవిస్తృత కార్యక్రమంలో భాగమేనని చెప్పాలి. 1964 నవంబరులో ప్యారిస్‌నగరంలో జరిగిన ఈసంస్థ సర్వసభ్యసమావేశంలో ఈకార్యక్రమాన్ని ఆమోదించారు. ఈకార్యక్రమములో విద్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చారు. ప్రపంచంలో నిరక్షరాస్యతను తొలగించటానికి కృషిచేయటమే, ఈవిద్యా కార్యక్రమంలక్ష్యం. ఈఉద్యమాన్నను సరించే, ప్రపంచవైజ్ఞానికసంస్థ ఈ యేడు టోక్యోనులో నిరక్షరాస్యత తొలగించేవిషయమై చర్చించటానికి, ప్రపంచమహాసభ నొకదాన్ని యేర్పాటుచేస్తున్నది.

అంతర్జాతీయ సహకారమన్నది ఉభయతాఉండాలి. విధానాలను మెరుగుపరచటానికీ, నైపుణ్యాంపెంపుదలకూ ఉద్దేశించినసాధనమిది. ఈపద్ధతిలో ఇచ్చిపుచ్చుకోటంద్వారా ప్రతిదేశం అభివృద్ధిచెందుతుంది.

అంతర్జాతీయ సహకార సంవత్సర ఫలితంగా ప్రపంచప్రజలలో కాముఒకరిమీదఒకరు ఆధారపడిఉన్నామన్న భావం పెంపొందితే, అంతర్జాతీయ సహకారం అన్నివిధాలా వృద్ధిలో కొస్తుంది. ఈ ఆదర్శసాధనకే భారత దేశం, ప్రపంచవైజ్ఞానికసంస్థ కృషి చేస్తున్నాయి.

శావయ్

అత్యాధునికమైన (ఏర్‌కండిషన్డు)

రెస్టారెంట్ & బార్

* కాండూరి డెలికసీస్
* మొగలాయ్, పంజాబి, డిషెస్

చల్లని బీర్ లభించును.

గన్‌ఫౌండ్రి, ఫోన్: 86628. హైదరాబాద్. SABA.



మీ దంతములు
తెల్లగాను
మరియు
చిరుచ్చు ఆరోగ్యవంతముగాను
వుండుటకు
వైద్యనాథ్
ఎరుపురంగు
పండ్లపొడినే
వాడండి
వైద్యనాథ్ ఆయుర్వేద్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లి.

సరిగా సమాధికికూడా నోచుకోని పాకిస్తాన్ ఆక్రమిత ప్రాంత ప్రజలు

పాకిస్తానీ సైన్యమన్నా, పాకిస్తానీ పోలీసులన్నా, యుద్ధ విరమణరేఖ ఆవలిప్రక్క ప్రజలకు ఎంత ఏవగింపో, ఎంత అసహ్యమో ఎవరికీ తెలియదు. తెలిసినా నమ్మశక్యం కాని విషయం ఇది. ఒక వారం రోజుల క్రిందటే ఈ విషయం బయటపడింది.

భారత పత్రికా రచయితలూ, విదేశ పత్రికా రచయితలూ, ఫొటోగ్రాఫర్లూ, న్యూస్‌రీల్ కెమేరామెన్ కొంతమంది సెప్టెంబరు 2 గురువారంనాడు ఊరికి ఐదు మైళ్ళ దూరంలో సుమారు 200 మంది ప్రజలను కలుసుకొని ప్రశ్నించారు. "ఆజాద్ కాశ్మీర్"అనే ప్రాంతంలోని ప్రజల పరిస్థితిని చూచి వీరు ఆశ్చర్యపోయారు. "ఇదంతా నిజమేనా!" అని వారు ఆశ్చర్యంతో ఒకరినొకరు ప్రశ్నించుకున్నారు.

"మా జీవితం దుర్భరమైంది. అత్యంత బాధాకారంగావుంది. చచ్చేవాళ్ళు గూడా ప్రశాంతంగా చావటానికి వీలుకావటంలేదు" అని ఫిరోజ్‌డిన్ అన్న 70 ఏళ్ళ వృద్ధుడు అక్కడి పరిస్థితులను ఒక్క ముక్కలో చెప్పారు.

"ఇదిగో చిరిగిన ఈ ఉన్నిచొక్కా చూడండి, ఇదేనాకు ఉద్దేశించిన శవపేటిక. పాతికేళ్ళనుంచి ఇది నాదగ్గరుంది. నన్ను దీనిలోనే వారు సమాధిచేస్తారని నాకు నమ్మకముంది" అన్నాడాతడు. ప్రక్క నున్నవాళ్లు తలూపారు.

గడిచిన 18 ఏళ్ళలోనూ ఈ ప్రాంతంలో ఒక్క శవాన్ని గూడా తెల్లని వస్త్రంకప్పి సమాధిచేయటం జరగలేదు. వారు రాత్రింబగళ్ళు ఉపయోగించిన పాత వస్త్రాలే వారి శవపేటికలు. వారికి అవిగూడా కరువైతే చెట్ల ఆకులకిందా, గడ్డిపోగుల కిందా వారిని పాతిపెట్టేవారు.

చనిపోయిన వారికి దుప్పటి మొదలైనవికూడా కరవైవున్నట్లయితే బ్రతికున్న రోజులలో వారికి జీవితావసరాలే కరవైవుండేవన్నమాట.

అయితే ధైర్యవంతులు కొంతమంది యుద్ధవిరమణ రేఖ దాటి, కమ బంధువుల దగ్గర నుంచి వస్త్రాలనూ, పంచదార, కిరసనాయిలూ తెచ్చేవారు. పాకిస్తాన్ ఆక్రమిత ప్రాంతంలోని ప్రజలకు ఇంతకన్న కావలసిన బహుమతులేముంటాయి.

అయితే దీపమున్నచోటే నీడ గూడా వుంటుందని వారుచెప్పారు. పాకిస్తానీ పోలీసులు కిరసనాయిలు వాసనను ఇష్టేగుర్తుపట్టగలిగేవారు. కిరసనాయిలునూ, పంచదారనూ ఉపయోగిస్తుండగా పట్టుబడిన ప్రజలకు పాకిస్తాను పోలీసులు, భారత దేశపు గూఢచారులని నిందించేవారు. వారిని ఆవిధంగానే పరిగణించేవారు.

ఈప్రజలు పడుతున్న బాధలు వీరి బంధువులకు తెలిసేదికాదు ఇందుకు పోలీసులు ఏమి బాధలు పెట్టుతారనే భయం ఒక కారణం. కమ్యూనికేషను సౌకర్యాలు లేకపోవటం రెండోకారణం. రావల్పిండిలో ఒకఉత్తరం పోస్టు చేస్తే రావల్పిండికి వంద మైళ్ళ దూరలో వున్న ఈప్రాంతానికి అదిచేరుకోటానికిసుమారు రెండు నెలలుపట్టుతుంది.

ఈప్రాంతములో వైద్య సౌకర్యాల విషయమేమిటి? నిజమే, ఈ ప్రాంతములో ఒక ఆసుపత్రి ఉండేదని, ఖార్జాబందీకి చెందిన సయ్యద్ మీర్ హుస్సేను చెప్పారు, అయితే ఆ ఆసుపత్రిలో ఇచ్చిన మందులవలన ఒక్కరికి వ్యాధి నయంకాలేదు. అందుచేత ఒకఏడాది క్రిందట దాన్ని మూసేశారు.



హైదరాబాదు పాతనగరములో తొలి సినిమాహాలుగా పాలిటండా ప్రాంతములో మొన్న శివ రేదిన ప్రారంభించబడిన 'ఆషా' థియేటర్. ఆధునాతన నమూనాలో నిరాడంబరమయిన శిల్పంతో అగర్వాల్ సోదరులు దీన్ని నిర్మించారు.

మన ఆంధ్ర రత్నం

స్వాతంత్ర్య వీరుడు దుగ్గిరాల గోపాలకృష్ణయ్య

శ్రీ దుగ్గిరాల గోపాలకృష్ణయ్య గారి జీవితగాథ ఒక మహాకావ్యము. జాతీయోద్యమములో చీరాల పేరాల పన్నుల నిరాకరణ ఒక మహాఘట్టము. నాడు యమునా తీరమున ఆ గోపాలకృష్ణుని వేణుగాన సుధాలహరిచే గోప గోపికా జనము సమ్మోహితులైనట్లు యీగోపాలకృష్ణుని మృదు మధుర వాగ్ధారిలో కుందానందీ తీరవాసులు సమ్మోహితులైరి.

వాకు 15 సంవత్సరముల వయసున ఆంగ్ల విద్యాధికుని వేషములో శ్రీ గోపాల కృష్ణయ్యగారి ప్రథమదర్శన భాగ్యము లభించెను. వారి జగన్మోహన రూపమునన్నేగాక ఆచట చేరిన ప్రజలందరిని ఆకర్షించినది. చీరాల సమీపమున ,సుమారు 25 ఎకరముల భూమిని విరాళముగా సేకరించి జాతీయతను పెంపొందించు విద్యావిధానమునకనువుగా విద్యాపీఠమును స్థాపించదలచినానని, అందుకు తమ భూమిని విరాళముగ నివ్వవలసినదని భూభాగాందులలో మనవి చేసికొనిరి. వారు మిక్కిలి సంతోషంతో భూమిని విరాళముగ కొనగిరి.

చీరాల, పేరాల, జాంబ్రపేట మూడు గ్రామములుకలసి మొదట పంచాయతీగా యుండేవి ఇచటబట్టల వ్యాపారము పసిద్ధి నొందినది. చేనేత వస్త్రములుకూడా విస్తారముగ తయారై ఖండాంతరముల కెగుమతి యగుచున్నవి. ఈ కారణముచేతనేమో 1919లో బ్రిటిష్ ప్రభుత్వమువారు చీరాల, పేరాలను కలిపి ఒక మునిసిపాలిటీగా ఏర్పాటుచేసిరి. నాలుగువేల రూపాయల పన్నులు మునిసిపాలిటీ కాగానే ఒక్కసారిగా రూ 25వేలకు పెరిగినవి. ప్రజలు గగ్గోలుపడిరి మునిసిపాలిటీ అక్కర్లేదను ఆందోళన లేవదీసిరి. పురప్రముఖులు మహజర్లు పంపిరి. రాయబారములు జరిగినవి; ప్రభుత్వమంగీకరించలేదు. ఈపరిస్థితిలో గోపాల కృష్ణయ్యగారు రంగమున ప్రవేశించి నాయకత్వమును స్వీకరించిరి. అహింసాయుత సహాయ నిరాకరణోద్యమముద్వారా స్వరాజ్యసంపాదనకు కృత నిశ్చయులై ఉద్యమము వాడవాడలా వ్యాపించునటుల శంఖారావమును పూరించెను. మన ఆంధ్రరత్నముకూడ మునిసిపల్ వ్యతిరేకోద్యమమును గాంధీజీ పద్ధతిపై సాగించనుకల్పించెను. వేదిక లెక్కి ఉపన్యాసములిచ్చెను. పద్యములు పాడెను. శ్లోకములు పఠించెను. ఎక్కడిదీ మృదు మధుర గానము? ఎక్కడిదీ మనోహర గాత్రము? అని ప్రజలద్వారు వందిరి స్త్రీ పురుషులకు వీరుల వీరాదెను. గంటలబడికాదు- పూటల తరబడి ఆయన వ్యాసములువిని తన్మయులై గోపాల కృష్ణయ్యగారిని ఆరాధ్య దైవముగా భావించిరి. అప్పటినే ప్రభుత్వము వారిచే నామినేటు చేయబడిన సభ్యులతో చీరాల మునిసిపల్ కౌన్సిలు పనిచేయుచుండెను. గోపాలకృష్ణయ్యగారు వారి ఇండ్లకు వెళ్ళి నచ్చచెప్పి వారిచే రాజీనామా చేయించిరి.

ఈ స్థితిలో ప్రభుత్వమువారు రెచ్చిపోయిరి. ప్రజలపై దమన నీతిని ప్రయోగించుచుండిరి. ప్రజలు పన్నులుచెల్లించ నిరాకరించుచుండిరి. మొట్ట మొదట రావూరు అలివేలమ్మ అను వృద్ధచేనేత పారి ప్రాణమికుకాలు

(శ్రీ అక్కల కోటయ్య)

మరికొంతమంది ముఖ్యులు పన్ను చెల్లించ నిరాకరించిరి. వారిని రెస్టుచేసి జాబట్లలో కేసుపెట్టిరి. ప్రతి వాయిదాకు వేలాది పౌరులను తోడుచేసుకొని రామదాసువలె వేషమును ధరించి రామనామ సంకీర్తనతో కాలినడకను జాబట్ల వెళ్ళుచుండిరి. శ్రీ కొండా వెంకటప్పయ్యగారు స్వామి సీతారాంగారు తదితర ప్రముఖులు గూడా వాయిదాలకు హాజరగుచుండిరి. ఈ కేసులయందనేక మంది జైలు శిక్ష విధింపబడి కారాగార వాసమనుభవించిరి. ప్రముఖులు పన్నులు చెల్లించని కారణముచే జబ్బర్దస్తీగా యిండ్లలోని సామాన్లను జప్తుచేసి వేలము వేయుటకు ప్రకటించిరి. ఆ సామానులు ఎవరు కొనగూడదని ఏకగ్రీవముగా ప్రజలు తీర్మానించిరి. కొందరు సంపన్నులు మాత్రము కేసులకు భయపడి పన్ను చెల్లించిరి. అట్టి వారిపై ప్రజా న్యాయ స్థానమునేర్పాటుచేసిరు. 116/- జరిమానా విధించిరి. ఈ సందర్భంలో గోపాలకృష్ణయ్యగారి కోరికపై గాంధిజి చీరాల విచ్చేసి యిచట ప్రజలు పడుచున్న కష్టనష్టముల విచారించి ఎంతయో ఆశ్చర్యము వెలిబుచ్చిరి. గాంధీగారిని జూచుటకు ప్రజలతోను, మేళతాళములతోను వేలాది ప్రజలు విచ్చేసిరి. అధికారుల దమన నీతి నెదుర్కొనుటకు గ్రామమును విడిచి వనవాసము వెళ్ళవలసినదిగా ఆనాటి బహిష్కారమైన సభలో గాంధీజీ ప్రబోధించిరి. 1918 లో చీరాలకు ప్లేగు వ్యాధి సంభవించిన కారణంగా ప్రజలు గ్రామమును విడిచి వెళ్ళిరి. అపుడు చాల కష్టములపడిరి. మరల గ్రామమును విడిచివెళ్ళవలెనన్న మరెన్ని కష్టముల నెదుర్కొనవలసి యున్నదోయని సంశయించు ప్రజానీకమును అంధరత్నము తమ ఐదు నిముషముల గంభీరోపన్యాసములో గ్రామమును విడిచివెళ్ళుట కంగీకరింపజేసిరి.

ప్రజలలో గోపాలకృష్ణయ్యగారికుగల పలుకుబడిని తగ్గించవలెనని ప్రభుత్వమువారు విశ్వప్రయత్నముచేసిరి. గోపాలకృష్ణయ్యగారి సహపాఠియు నాటి ఒంగోలు సబ్‌కలెక్టరునగు శ్రీ రామమూర్తి పంతులుగారిని పంపించిరి. ప్రయోజనము లేకపోయినది. అప్పటి మద్రాసుముఖ్యమంత్రి శ్రీరామారాయణంగారు స్వయముగా చీరాలకువచ్చి ప్రజలలో భేదాభిప్రాయము తగ్గించవలెనని వ్యర్థ ప్రయత్నముచేసిరి.

ప్రజలు ఎన్నికష్టములైన సహించి నూర్ధ్వపడి గ్రామమును విడిచిపెట్టిరి. పేదలకు పాకలునిర్మించుకొనుశక్తి గూడా లేకుండెను. మద్రాస్‌నుండి శ్రీనివాస అయ్యంగార్ ప్రజాళంపంతులుగారు యిచటకువచ్చి, పరిస్థితులుచూచి. శ్రీ

(వాల్గవ పేజీ చూడుడు)

నేరుగా కొనదలచే ఆఫీసర్లందరకు సూచన

హిందూస్తాన్ ప్లైవుడ్స్ లిమిటెడ్

విటరస్ చైనా శానిటరీ వేర్‌కు రేట్ కంట్రాక్టుపై ఆర్డర్లు బుక్ చేయండి



అధికారం పొందిన డిస్ట్రిబ్యూటర్స్:

ఛాబిల్‌దాస్ మానిక్‌దాస్ అండ్ బ్రదర్స్

కూపర్ బజార్ - హైదరాబాద్ (ఆం. ప్ర)

ఫోన్: 48250

REGD. NO. 176758

IDEAL IN TESTE AND FRAGRANCE

100FAN

KESARIA PATTI NO. 36.

SCENTED CHEWING TOBACCO FOR BETEL

BEAWARE OF COUNTERFEIT & SIMIBAR PRODUCTS

Always rely on Trade mark Satya kalir

SALGOORAM KASHINATH PERFUMERS, LALLAPURA, VARANASI

సెంట్రల్ రైల్వే టెండర్ నోటీస్

సికింద్రాబాద్ ఈస్టరన్ డివిజన్‌లోని దిగువ సుచాహరించిన తోన్లకు సెక్షన్ కంట్రాక్టుల కొరకు, టెండర్ నోటీసు నెం. SC. WE. 186. W/8 తేది. 31-7-1965 పేర్కొన్న టెండర్లు స్వీకరించునట్టి తేది. 4-9-1965-ను-20-9-1965 వరకు పొడిగించనైనది. సీల్డుకవర్లలో టెండర్ల 20-9-1965 మధ్యాహ్నం 13-0 గం. వరకు స్వీకరించబడును. టెండర్లు అదేరోజు సా॥ 16-0 గం. తెరువబడును. పోస్టుద్వారా టెండర్ ఫారములు 13-9-65 వరకు పంపబడును. తరువాత వ్యక్తిగతంగా 18-9-65 మధ్యాహ్నం 13-0 గం. వరకు యివ్వబడును. ఇతర నిబంధనలు యథాప్రకారమే,

తోన్ జూరిడిక్షన్	పనియొక్క అంచనా విలువ	డిపాజిట్ చేయవలసిన పైకం సెక్యూరిటీ డిపాజిట్	డిపాజిట్ చేయవలసిన పైకం ధరావతు పైకం	వస్తువుల సరఫరా అంచనా విలువ	డిపాజిట్ చేయవలసిన పైకం సెక్యూరిటీ డిపాజిట్	డిపాజిట్ చేయవలసిన పైకం ధరావతు పైకం
	రు.	రు.	రు.	రు.	రు.	రు.
ii. కాజీపేట - డోర్నకల్ మినహా కాజీపేటనుండి-డోర్నకల్ వరకు.	1,20,000/-	600/-	2,400/-	20,000/-	100/-	400/-
iv. బెల్లంపల్లి, బల్లార్‌షా మినహా బెల్లంపల్లి నుండి బల్లార్‌షా వరకు.	1,75,000/-	875/-	3,500/-	30,000/-	150/-	600/-

ఇతర వివరములు, టెండర్ ఫారములు ఖరీదు రు. 2/- (రెండు రూపాయలు) చెల్లించి ప్రతి సెక్షన్‌కు డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్), సికింద్రాబాద్‌నుండి 18-9-65 మధ్యాహ్నం 13-0 గం. లోపు పొందవచ్చును.

చంద్రుడు

చంద్రుడంటేఎవరనుకుంటున్నారు? ఆకాశంలో, రాత్రిపూట హాయిగా వెన్నెలలు కాసే చందమామ అనుకుంటున్నారు కదూ?

కాదు.

మా పక్కఇంటిలో పని చేసే చిన్న పిల్ల వాడిపేరు చంద్రుడు!

చంద్రుడెలా ఉంటాడంటే -

మరీ ఎర్రగా గానీ, నల్లగా గానీ ఉండడు. ఇక మిగిలింది చామన ఛాయగా మరి!-

అంటే, చామనఛాయగా ఉంటాడన్నమాటేగా.

ఆకాశంలో ఉండేచంద్రుడు వెన్నెలలు కాస్తే, "వీడేం కాస్తాడూ"? అని మీరు అడగవచ్చు.

ఈ చంద్రుడు ఎప్పుడూ నవ్వులు కాస్తూ ఉంటాడు. నవ్వినవ్వుడుల్లా వాడి బుగ్గలు సొట్టపడి, తెల్లని పళ్లు తళతళా మెరిసి చాలా బాగుంటాడు. ఎప్పుడూ నవ్వుతూఉంటాడు. ఎందుకు నవ్వుతాడో వాడికి ఎప్పుడూ అవవ్వు! ఎప్పుడయినా ఒక్కసారి నవ్వి చేసే మనకు, ఎంతోహాయిగాఉంటుందికదా. ఎప్పుడూ నవ్వుతూఉండేవాడికి యెంత హాయిగా ఉంటుందో!

చంద్రుడి అమ్మా - నాన్నది యీ వూరు కాదు. అవక్కఇంటివాళ్ళఊరే. వాళ్ళు ఆ ఊరునుంచి చంద్రుణ్ణి తీసుక వచ్చారు. చంద్రుడి అమ్మా-నాన్నా ఇష్టంమీదేవాణ్ణి పనికికుదుర్చుకున్నారు.

చంద్రుడికి ఎన్ని సంగతులున్నాయో సరిగా చెప్పలేం. ఎందువల్లనంటే, వాడికి ఉన్న వయస్సుకంటే తక్కువ వయస్సువాడల్లే కనిపిస్తాడు- చిన్న తనం నుండీ పోషణ సరిగా లేనందువల్ల అలా కనిపిస్తాడు.

ఎప్పుడు చూసినా వాడి "ఆకలి" పెరిగే ఉంటుంది. అందరల్లే వెంట వెంటనే కాస్తాపు చేయించుకోటానికి వాడికి పైసలుండవు. అంతేకాదు, తలకు మూసె కూడా రోజూ రాసుకోడు ఎప్పుడయినా ఒక్కరోజు తలకు మూసె రాసుకొని, దువ్వుకున్నరోజు చాలా చక్కగా కనిపిస్తాడు. ఎప్పుడయినా ఆకాపు చేయించుకున్నరోజుఅంటకత్తెర వేయించుకోని- గుండనితల, చిన్న జొజ్జతో- చిన్న పహల్వాన్‌నా కనిపిస్తాడు.

ఐతే చంద్రుడు పక్క ఇంట్లో పనికి చేరినప్పటినుండీ. వాకు రోజూ కనిపిస్తూనే ఉండేవాడు, కనిపించినప్పుడల్లా చిన్ననవ్వు నవ్వుతూ ఉండేవాడు.

వాళ్ల 'ధొర'ని "అయ్యా" అనీ 'ధొరసాని'ని "అమ్మా" అనీ పిలుస్తూ ఉండేవాడు.

వాళ్ళ 'దొరసాని' తెల్లవారు జామునే చంద్రుని నిద్రలేపి. చేతికి గిన్నె, పాలబాల్డా ఇచ్చేది. తెక్కప్రకారం పై పలూ ఇచ్చేది. నిద్రమత్తు వదలకుండానే అలా నడుచుకుంటూ ఎంతో దూరాన వుండే పాలకేంద్రానికి చేరేవాడు. వావరాసీ, ముందు పడనీ, ఏమైనా కానీ "క్యూ లో" నిల్చొని పాలు తీసుకొని వచ్చేవాడు తరవాత ఇంటిముందు చిమ్మి నీళ్ళు చల్లేవాడు, ఇక పనుల వరసకు అంతు వుండేదికాదు. నీళ్లు పట్టాలి. తొట్లలో నీళ్ళు పోయాలి బట్టలకు సబ్బు పెట్టాలి. "బాసాన్లు" తోమాలి. ఇలా ఎప్పుడూ పనులే. రాత్రి వదిగంటల తరకూ పనులే, తరువాత నిద్ర. ఎప్పుడూ పనులు చేస్తూ, ఐదువులు మోస్తూ. తిట్లుతింటూవుండే చంద్రుడు నన్ను చూసినప్పుడల్లా ఎలా సంతోషంగా నవ్వగలుగుతున్నాడు? - ని ఆశ్చర్య పోతూ ఉండేవాణ్ణి.

ఒకరోజు పక్కుతూ నక్కుతూ నా దగ్గరికి వచ్చాడు. అప్పటికి బాగా చీకటి పడ్డది. నాకు దణ్ణం పెట్టాడు. నేనే చిన్నవాణ్ణి కదా, "నాకే దణ్ణం పెడుతున్నాడే" అని ఆశ్చర్యంవేసింది. వాడి నవ్వుముఖం చూసి, నేనుకూడా చిరునవ్వు నవ్వి, "ఏం, ఎందుకు?" అని అడిగాను.

"రోజూ నాసేవు చదువుచెప్పుఅన్నా నీకు పుణ్యముంటది" అన్నాడు బతిమిలాడుతూ.

"సరైంలో చెప్పించుకుంటావ్"అని అడిగాను.

"ఇదే టైం" అన్నాడు చంద్రుడు.

"సరే" నని, మా ఇంట్లోంచే పలకా, బలపం తెచ్చి ఇచ్చి చదువు చెప్పటం మొదలు పెట్టాను.

వాళ్ళ ధొరా, ధొరసానీ చూడకుండానే వస్తూ ఉండేవాడు. అలా సుమారు నెలరోజులు జరిగింది.

ఇంతలో వాడిలో చాలా మార్పు వచ్చింది. తెలుగు అక్షరాలు అన్నీ వచ్చాయి. చిన్నమాటలు రాయటము తడవటముకూడా వచ్చాయి. మొదటి పుస్తకం అయిపోయి. రెండోపుస్తకం సగానికి పైగా అయిపోయింది. ఇలా తడువు సాగితే, సుమారు ఆరు నెల్లో పనిలోతరగతిలో నో చేరేట్టుగా ఉన్నాడు.

అంతే కాదు; చంద్రుడిలో చాలా మార్పు వచ్చింది. రోజూ స్నానము చేస్తున్నట్టున్నాడు. పరిశుభ్రంగా కనిపిస్తున్నాడు తల రోజూ దువ్వుకుంటున్నాడు. స్వచ్ఛంగా మాట్లాడడానికి ప్రయత్నిస్తున్నాడు. మాటతీరుకూడా ఎంతో మర్యాదగా ఉంది. నాకుచాలా ఆశ్చర్యం వేసింది.

కానీ, ఒకరోజు భయపడుతూ వచ్చాడు చంద్రుడు.

"ఎందుకలా ఉన్నావ్" అని అడిగాను

"నేనుచదువుకోటం అమ్మచూసింది" అన్నాడు.

''చూస్తే ఏం?" అని అడిగాను.

"ఇవాళ చెప్పేసింది - 'నీవు ఇక బయటికెక్కడికీ రాతిపూట పోగూడదు' అన్నది కోపంగా" అన్నాడు.

ఇలా అంటూండగానే, ధొరసాని గబగబా వచ్చి చంద్రుణ్ణి చెవిపట్టుకొని తిడుతూ, గబగబా ఇంట్లోకి లాక్కుపోయింది.

అతరువాత మళ్ళీ యెప్పుడూ చంద్రుడు నా దగ్గరికి చదువుకోటానికి రాలేదు. ఎప్పుడైనా కనపడ్డా వాడి ముఖంలో చిరునవ్వు కనపడనే లేదు. చింపిరి తలా, జిడ్డుముఖం విచారంగా కనపడేవాడు.

కొన్నిరోజులైయ్యాక చంద్రుడు చెప్పకుండా వెళ్ళిపోయాడంటూ, పక్కింటి వాళ్లు నావేపు కోపంగా చూసారు. — నేనేం చెయ్యనూ?

—అన్నయ్య

పోరువిరమించుమని బ్రెజ్నేవ్, నీవిన్‌ల విజ్ఞప్తి

మాస్కో, సెప్టెం 11

వెంటనే కాల్పుల విరమించి, తమ తమసరిహద్దులకు పైన్యాలను తరలించమని సోవియటునాయకులు బ్రెజ్నేవ్, భారత-పాకిస్తాన్ దేశాలకు విజ్ఞప్తి చేశారు.

బర్మా అధ్యక్షులు నీవిన్ విజ్ఞప్తి

అన్ని రంగాలలోనూ పోరును విరమించి, శాంతియుతంగా సమస్యను పరిష్కరించుటకు చేలకల్పించమని, భారత ప్రధాని శ్రీ లాల్ బహద్దూర్ శాస్త్రికి, పాకిస్తాన్ అధ్యక్షులు అయూబ్‌ఖాన్‌కు, బర్మా విప్లవసమితి అధ్యక్షులు నీవిన్ విజ్ఞప్తి చేశారు.

ఈ ప్రమాదకర పరిణామాన్ని వెంటనే ఆపకపోతే, ఆసియా శాంతికే కాక, ప్రపంచ శాంతికే ప్రమాదము ఏర్పడుతుందని వీరు హెచ్చరించారు.

ఉత్తర వియత్నాంపై అమెరికన్ విమానాల కొత్తతరహా యుద్ధం

సబ్బులు,బొమ్మల ప్యాకెట్టులను వగైరా విసిరిన వైనం

సైగాన్, సెప్టెంబర్ 11

ఉత్తర వియత్నాంలో జాలర ఉత్సవాలు జరిగిన సందర్భంలో గత రాత్రి అమెరికన్ విమానాలు బొమ్మలు, సబ్బులు, పాఠశాల సామగ్రి మొదలైన ప్యాకెజీలను కిందికి వదిలివేశారు. అమెరికన్ విమానాలు యుద్ధ తంత్రంకింద ప్రజల మనస్తత్వంమార్పునకు చేయవలసిన కృషి అంతర్గతంగా పై విధంగా ప్యాకెజీలను ఉత్తరవియత్నాం ప్రజలకు అందేఅట్టు విసిరివేశాయి.

ఇక్కడి బదువగరాలపై విమానాలు 10వేల ప్యాకెట్టులను కిందికి విసిరివేశాయి. ప్రతిప్యాకెట్టుపై దక్షిణ వియత్నాం జాలరలనుండి ఉత్తర వియత్నాంజాలరకు కానుక అని రాసి ఉంటుంది.

ఈజాలర పండుగ ఉత్తర దక్షిణ వియత్నాంలకు మధ్యవున్న సరిహద్దున రెండు వైపుల జరిగింది. అమెరికన్ విమానాలు కిందికి వదిలిన ప్రతిప్లాస్టిక్ ప్యాకెట్టుకు చిన్నపాటి గాలిగుమ్మటం కూడా తగిలించి మరీ వదిలారు.

దేశరక్షణ కృషికి మాజీ నావికాదళ ఉద్యోగుల సంసిద్ధత

కొత్తఢిల్లీ, సెప్టెం 11

నావికాదళమాజీఉద్యోగుల సంఘం తమ సభ్యులంతా నావికా దళాధిపతి అజ్ఞల మేరకు దేశరక్షణ కార్యాలలో పాల్గొనుటకు సిద్ధంగా ఉన్నారని ప్రకటించింది.

సంఘసభ్యులంతా వెంటనే కార్యదర్శిని సంప్రదించాలని సూచనలు పంపారు.

అణుశక్తినుంచి తక్కువ ఖర్చుతో విద్యుదుత్పత్తి

అడ్వాన్సుడుగ్యాస్ కూల్డురియాక్టరు ప్రయోజనాలు

లండన్, సెప్టెం 11

ఇతర రకాల ఇంధనాలకు ఎక్కువ డబ్బు ఖర్చుపెట్టవలసిన దేశాలు అణుశక్తి నుంచి విద్యుచ్ఛక్తిని తయారు చేసుకొనడం ఆర్థికంగా గిట్టుబాటుగా ఉంటుంది. బ్రిటన్ కేంద్రవిద్యుదుత్పత్తి మండలి అధ్యక్షుడు ఎఫ్. హెచ్.ఎస్. క్రాస్ ఈ సంగతి చెప్పారు. కెంట్ డంగినెస్‌లో 1200 మెగావాట్ అణు విద్యుత్ కేంద్రాన్ని నిర్మించనున్న సందర్భంలో రకరకాల రియాక్టర్‌ల ప్రయోజనాలను వివరించే నివేదికను క్రాస్ సమర్పించారు.

బ్రిటన్‌లో రూపొందినఅడ్వాన్స్‌డ్ గాస్ కూల్డు రియాక్టరు డంగినెస్ కేంద్రానికి బాగా ఉపయోగపడుతుందని ఈ నివేదికలో ఉన్నది.

ఈమధ్యంలు బ్రిటన్‌లో పరిస్థితుల ప్రతిపదికన జరిగినవి. ఎ.జి.ఆర్. సు విదేశాలకు ఎగుమతిచేసే సంగతి ఇంకా తేలలేదు. అయినప్పటికీ విద్యుచ్ఛక్తి చాలా ఎక్కువగా అవసరమయ్యే దేశాలకు ఈ రకం రియాక్టర్ బాగా ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. డంగినెస్ కేంద్రం నిర్మాణానికి బ్రిటిష్ సంస్థల నుంచి చెందర్లు వచ్చినప్పుడు రకరకాలరియాక్టర్లకు సంబంధించిన సాంకేతిక అంశాలమీ బ్రిటన్ కేంద్ర విద్యుత్ఉత్పత్తి మండలి యునైటెడ్ కింగ్‌డమ్ ఎటమిక్ ఎనర్జీ అథారిటీ వివరంగా పరిశీలించినది.

అమెరికాలో రూపొందిన కాయిలింగ్ వాటర్ రియాక్టర్ పద్ధతిలో కంటే తక్కువ ఖర్చుతో అడ్వాన్స్‌డ్ గాస్ కూల్డు పద్ధతిలో విద్యుచ్ఛక్తి తయారవుతుందని ఈ పరిశీలనలో తేలినది.

ఈ ప్రణాళికను ప్రభుత్వం ఆమోదించగానే డంగినెస్ కేంద్రం నిర్మాణం పనిప్రారంభమవుతుంది. ఈ కేంద్రానికి ఎ. జి. ఆర్ పద్ధతిని ఉపయోగించ నున్నట్టు మేలో ప్రకటితమయినది. ఆ తరువాత కాయిలింగ్ వాటర్ రియాక్టర్ పద్ధతిని, ఎడ్వాన్సుడ్ గాస్ రియాక్టరు పద్ధతిని విషమంగా పరిశీలించడం జరిగినది. ఎ.జి.ఆర్. పద్ధతి యెక్కువ ప్రయోజనకరమయినదని తేలినది.

కాయిలింగు వాటర్ రియాక్టర్ పెట్టుబడి ఖర్చుకంటే అడ్వాన్సుడు గాస్ కూల్డు రియాక్టరు పెట్టుబడి ఖర్చు కొంచెం యెక్కువే -అయినప్పటికీ ఈ పద్ధతిలో ఒక యూనిట్ విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయడానికి 0.46 పెన్నీలు మాత్రమే ఖర్చవుతుంది.

ఎ. జి. ఆర్ ప్రయోజనం ఉత్పత్తి ఖర్చు తక్కువ కావడం ఒక్కటి మాత్రమే కాదు. భద్రత యెక్కువ. రియాక్టరూ వేడిని తగ్గించే వాయువూ ప్రత్యేకముగా నిర్మించిన కట్టడములో ఉండడమువల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు కొంత తగ్గుతవి. స్టెయిన్‌లెస్ స్టీల్ డబ్బాలలో ఉండే సిరామిక్ ఇంధనాన్ని ఈ రియాక్టరు ఉపయోగిస్తుంది కనుక ప్రమాదాలు జరిగే అవకాశం ఉండదు.

నీళ్ళతో పనిచేసే రియాక్టర్లు ప్రత్యేక ఉక్కుపాత్రలనూ, వేడిని తగ్గించే గొట్టాలనూ ఉపయోగిస్తాయి. మధ్య మధ్య రియాక్టరువని ఆగిపోవడమనేది యెక్కువగా జరక్కపోయినా అసాధ్యం కాదు, అనగా నగరాలకు చేరువలో వాటర్ రియాక్టర్లను నిర్మించడమంటే ప్రమాదాల నివారణకు చాలా డబ్బు ఖర్చుపెట్టవలసి ఉంటుంది. ఈ సమస్యలేమీ లేకుండా నగరాల చేరువలో ఎ. జి. ఆర్. ను నిర్మించవచ్చు. అంతేకాదు,పనిచేస్తుండగానే ఎ. జి. ఆర్ లో మళ్ళీ మళ్ళీ ఇంధనాలను వేయవచ్చు. వాటర్ రియాక్టరును మూసేసి ఇంధనాలను అపివేయవలసి ఉంటుంది. అనగా డంగినెస్ కేంద్రాన్ని వాటర్ రియాక్టర్ పద్ధతిలో నిర్మిస్తే, ఎ. జి. ఆర్. కంటే సంవత్సరానికి 19 5 రోజులు తక్కువ రోజులు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుంది. అంతేకాదు బ్రిటన్‌లో ఇప్పటికి పనిచేస్తున్న టర్బో జనరేటర్లకు ఉపయోగపడే అవిరినికూడా ఎ. జి. ఆర్. ఉత్పత్తి చేస్తుంది.

నూటికి 75 వంతుల పద్ధతిలో ఈ రెండు రకాల రియాక్టర్లూ 20 సంవత్సరాలు పనిచేసే ప్రతిపదికన ఈ లెఖ్ఖలు తయారయినవి. 30 సంవత్సరాలు పనిచేస్తే వీటివని శక్తి నూటికి 85 వంతులకు పెరుగుతుంది. అయితే ఎ. జి. ఆర్ లో ఉత్పత్తి అయ్యే విద్యుచ్ఛక్తి ఖర్చు యూనిట్ 0.87 పెన్నీలకు తగ్గుతుంది. వచ్చే అయిదు సంవత్సరాలలో ఎ. జి. ఆర్‌ను ఇంకా అభివృద్ధిచేసే అవకాశాలున్నవి. తత్ఫలితముగా ఎ. జి. ఆర్. ఖర్చు పెరుగదు సరికదా నూటికి 20 వంతులు తగ్గే అవకాశం ఉన్నది.ఈ2 రకాలరియాక్టర్లకు సంబంధించిన పాంతేకి కాలాలను ఈ విధముగా పోల్చి చూడడము ఇదే మొదటిసారి అని క్రాస్ అన్నారు.

వారఫలములు

శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి

12-9-1965 ఆదివారము నుంచి 18-9-1965 శనివారము వరకు

గ్రహస్థితి:- వృషభములో రాహువు- మిధునములో గురుడు- సింహములో బుధుడు- 16 వరకు రవి, కన్యలో 16 నుంచి రవి-తులలో శుక్ర, శుక్రులు- వృశ్చికములో శేషుడు- కుంభములో శని- మీన,మేష,వృషభ,మిధునములలో చంద్రుడును సంచరించెదరు

మేషం

అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము

ఈవారము వ్యయముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది లాభప్రదమైన కాలము. కానిద్విగుణీకృతమయిన కలహము, ఆపద, హాని, దరిద్రదశ, క్లేశము సంప్రాప్తమవుతవి 16 వరకు చిత్త చాంచల్యము 16నుంచి శత్రునాశము. 18 వ తేదీ మంచిది. అశ్విని- ఆత్మబంధు వైషమ్యము. 14 బంధు దర్శనము, అమితాహార భక్షణము. భరణి- ప్రాణ మిత్ర వైషమ్యము. 15 ఇష్టమిత్రగోష్ఠి బద్ధకము కృత్తిక- ధనవిషయమై ప్రయత్నము. 15 బంధు దర్శనము, భోజనము వలన నీరసము.

వృషభం

కృత్తిక 2,3,4 పాదములు, రోహిణి, మృగశిర 1,2 పాదములు

ఈవారము ప్రమోదముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. శుభప్రదమయిన కాలము. లాభము ద్విగుణీకృతముగా ఉంటుంది. కాని ద్విగుణీకృత భీతి, వైరము, క్లేశము సంప్రాప్తమవుతవి. 16 వరకు లాభము 16 నుంచి చిత్త చాంచల్యము. రోహిణి- రాజకీయ వ్యవహారజయము 16 ఇష్టమిత్రగోష్ఠి, విచిత్ర వస్తు సందర్శనము, మృగశిర- రాజకీయ వ్యవహార జయము. 12 ఇష్టమిత్రగోష్ఠి, విచిత్రవార్తలనువినుట. 16 బంధు దర్శనము, సంఘములో గౌరవము.

మిధునం

మృగశిర 3, 4 పాదములు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదములు.

ఈ వారము లాభముతో ప్రారంభమై సుఖాంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము, సుఖము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని ప్రపట, వైకల్యము, కుటుంబ అరిష్టము, హాని విడువని వ్యయము సంప్రాప్తమవుతవి. 16 వరకు సంపద, 16 నుంచి లాభము. 12,13 తేదీలుమంచివి. ఆర్ద్ర- యత్నీకృత కార్య సాధనము. 12 బంధు దర్శనము ధన వ్యవహారములో ఆలోచన, 17 ఇష్టమిత్రగోష్ఠి, ప్రియవస్త్ర ధారణ. పునర్వసు- సంగీత సాహిత్య సరస సల్లాపములు యందు ఆసక్తి. 13 ఇష్టమిత్రగోష్ఠి, అనవసరయాపేక్ష. 17 బంధుదర్శనము, నాటకములు సినిమాలు చూచుట.

కర్కాటకం

పునర్వసు 4 వ పాదము, పుష్యమి, ఆశ్లేష.

ఈ వారము వ్యాకులత్వముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. శుభప్రదమైన కాలము.లాభము ద్విగుణీకృతముగా ఉంటుంది. కాని శత్రుభీతి క్లేశము, ద్విగుణీకృతమైన దుఃఖము సంప్రాప్తమవుతవి. 16వరకు భీతి 16 నుంచి సంపద. 14,15 తేదీలు మంచివి. పుష్యమి- ప్రయత్నముతో కార్యసాధనము. 13 బంధుదర్శనము. శాస్త్ర ప్రసంగము. 18 ఇష్టమిత్రగోష్ఠి, చిత్రవస్త్ర ధారణ. ఆశ్లేష- ఆకస్మిక ధనవ్యయము. 14 ఇష్టమిత్రగోష్ఠి, స్వకార్యాన్ని కూల్చడము. 18 బంధుదర్శనము, అన్యస్థల నివాసము,

సింహం

మఘ పుబ్బ, ఉత్తర 1 పాదము

ఈ వారము వ్యయముతో ప్రారంభమై ప్రమోదముతో అంతమవుతుంది. సుఖప్రదమైన కాలము. లాభము ద్విగుణీకృతముగా ఉంటుంది. కాని హాని, విరోధము, నిర్బంధ పరిస్థితి, దండుగలు సంప్రాప్తమవుతవి. 16 వరకు చలనము16నుంచి భీతిసంప్రాప్తమవుతవి 16, 17, 18 తేదీలు మంచివి మఘ-కించిద్ధనలాభము. 14 బంధుదర్శనము అప్రియ వార్తా శ్రవణము. పుబ్బ- యత్నీకృత కార్యాలస్యము. 15 ఇష్టమిత్రగోష్ఠి మనోవైకల్యము. ఉత్తర-క్రయ క్రయ మూలక ధనలాభము. 16 బంధుదర్శనము చంచల మనస్సు.

కన్య

ఉత్తర 2, 3, 4 పాదములు, హస్త, చిత్త 1, 2 పాదములు

ఈ వారము లాభముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. అదృష్టము కలనివస్తుంది. సౌఖ్యము ద్విగుణీకృతముగా ఉంటుంది. కాని అనారోగ్యము, విడువని వ్యయము, సంతాపము, ధననాశము సంప్రాప్తమవుతవి. 16 వరకు ఇనుమడించిన వ్యయము 16 నుంచి చలనము. 12, 13, 16 తేదీలు మంచివి. హస్త- నూతన వ్యాపార ప్రయత్నము. 16ఇష్టమిత్రగోష్ఠి చపలత్వము. చిత్త-ఆకస్మిక రాజసన్మానము 12 ఇష్టమిత్రగోష్ఠి అరణ్యవస్తుప్రాప్తి. 16 బంధుదర్శనము దేవతాశక్తి.

తుల

చిత్త 3, 4 పాదములు. స్వాతి, విశాఖ 1, 2, 3 పాదములు

ఈ వారము ధనప్రాప్తితో ప్రారంభమై వ్యాకులత్వముతో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము. సంతాన శ్రేయస్సు ఒనగూడుతుంది. ఆరోగ్యము బాగుగా ఉంటుంది. కాని ఖేదము, పొరపాటు, పీక సంప్రాప్తమవుతవి. 16 వరకు ఇనుమడించిన ఆరోగ్యము 16 నుంచి వ్యయము 12, 13, 14, 15 తేదీలు మంచివి స్వాతి-వ్యాపారాది ఉద్యోగ మూలక ధనలాభము. 12 బంధుదర్శనము ధన విషయమై ప్రయత్నము. 17 ఇష్టమిత్రగోష్ఠి యత్నీకృత కార్యసాధనము విశాఖ-మాతన కార్యనిర్మాణము. 13 ఇష్టమిత్రగోష్ఠి సాహసకార్యాచరణము. 17 బంధు దర్శనము నాట్యదర్శనము.

వృశ్చికం

విశాఖ 4వ పాదము, అనూరాధ, జ్యేష్ఠ

ఈ వారము నష్టముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. అశ్వర్య ప్రదమైనకాలము. శత్రువులు నశించిపోతారు. కాని హాని. సంతాపము, అనారోగ్యము, ద్విగుణీకృత భీతి సంప్రాప్తమవుతవి. 16 వరకు జయము 16 నుంచి ఆరోగ్యము. 12, 13 తేదీలు తప్ప తక్కిన అన్ని రోజులూ మంచివే. అనూరాధ.మిత్రజన సల్లాపము. 18 బంధు దర్శనము పుణ్యకార్యాచరణ. 18ఇష్టమిత్రగోష్ఠి స్వేచ్ఛా విహారము. జ్యేష్ఠ-వంచకులైన మిత్రులవల్ల మోసము 14ఇష్టమిత్రగోష్ఠి ఉత్సాహము. 18 బంధు దర్శనము ధనలాభము,

ధనుస్సు

మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదము

ఈ వారము అనారోగ్యముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. జయప్రదమైనకాలము, సంతోషము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. ఆరోగ్యము మేలుగా వుంటుంది. సుఖము ఎడతెగకుండా ఉంటుంది. సంపద విడవకుండా ఉంటుంది. కాని క్లేశము, కార్యవిఘ్నములు సంప్రాప్తమవుతవి. 16వరకు దరిద్రదశ 16నుంచి ఇనుమడించిన జయము. 16, 17, 18 తేదీలు మంచివి. మూల- విచిత్రవస్తులాభము. 14 బంధు దర్శనము అధికవ్యయము. పూర్వాషాఢ- రాజకీయవ్యవహారభీతి. 15 ఇష్టమిత్రగోష్ఠి కలసివచ్చిన పనిచేయుట. ఉత్తరాషాఢ-రాజకీయ వ్యవహారాటంకము. 15 బంధుదర్శనము పుణ్యకార్యాచరణ.

మకరం:

ఉత్తరాషాఢ 2,3,4 పాదములు శ్రవణం, ధనిష్ఠ, 1,2 పాదములు

ఈవారము లాభముతో ప్రారంభించి ధనప్రాప్తితో అంతమవుతుంది సుఖప్రదమైన కాలము. సంతోషము అవిచ్ఛిన్నముగా ఉంటుంది కాని ధననాశము, అవమానము, ద్విగుణీకృత హాని. దుఃఖము సంప్రాప్తమవుతవి. 16వరకు అనారోగ్యము 16 నుంచి దరిద్రదశ, 12,13,18 తేదీలు మంచివి. శ్రవణం-మిత్రజనవశ కార్యానుకూల్యము. 16 ఇష్టమిత్రగోష్ఠి ఇతరులవల్ల శ్రమ. ధనిష్ఠ-యత్న కార్యదీక్ష. 12 ఇష్టమిత్రగోష్ఠి ఘన కార్యప్రయత్నము. 16 బంధుదర్శనము సత్కథాశ్రవణము.

కుంభం:

ధనిష్ఠ 3,4, పాదములు, శతభిష- పూర్వాభాద్ర 1,2, 3 పాదములు

ఈవారము వ్యయముతో ప్రారంభమై నష్టముతో అంతమవుతుంది. సంప్రహర్షదమైన కాలము క్రీలాభము ఒనగూడుతుంది. కాని ఆపద, కలహము, అనారోగ్యము, విడువని వ్యయము, వ్యసనము సంప్రాప్తమవుతవి. 14,15 తేదీలు మంచివి. శతభిషము-మిత్రజన సహాయము, 12బంధుదర్శనము ధన నిక్కచ్చి. 17 ఇష్టమిత్రగోష్ఠి శయ్యాభోగము. పూర్వాభాద్ర-సాధిపకారాభివృద్ధి18ఇష్టమిత్రగోష్ఠి శాస్త్రాటంకము. 17బంధుదర్శనము జ్యోతిష విద్యా ప్రసంగము.

మీనం:

పూర్వాభాద్ర 4వ పాదము, ఉత్తరాభాద్ర, రేవతి,

ఈవారము సుఖముతో ప్రారంభమై అనారోగ్యముతో అంతమవుతుంది. సౌఖ్యప్రదమైన కాలము.అభరణ ప్రాప్తి యుండగలదు. కాని కలహము. ఇనుమడించిన భీతి, విడువని వ్యయము, శోకము ప్రాప్తమవుతవి. 16వరకుశత్రునాశము 16నుంచి అనారోగ్యము. 16,17,18 తేదీలు మంచివి. ఉత్తరాభాద్ర-సత్ప్రజ్ఞాకార్యాలోచనము. 18బంధుదర్శనము సుఖభోజనము. 18ఇష్టమిత్రగోష్ఠి కేళీవిలాసము. రేవతి-అభరణ శత్రుక్షయము. 14ఇష్టమిత్రగోష్ఠి శుచి యైన వస్త్రధారణ. 18 బంధుదర్శనము మతిమరపు.

జర్నలిస్టులకు వెంటనే మరో తాత్కాలిక సహాయ ప్రకటన

ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ బెనర్జీ అభ్యర్థన: అత్యవసర పరిస్థితుల్లో ప్రతికారచయితల బాధ్యతల్నిగురించి వివరణ

హైదరాబాదు, సెప్టెం 11

నేటి క్లిష్టపరిస్థితులలో దేశసమైక్యతనూ, ప్రజల మనస్థయిర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని కాపాడడంలో వర్కింగ్ జర్నలిస్టులు ఎంతో కీలక పాత్రను నిర్వహించవలసివున్నదని అంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ. పి. సత్యనారాయణరాజు నిన్న అఖిలభారతవర్కింగ్ జర్నలిస్టుల వన్నెండవ మహాసభను ప్రారంభిస్తూ చెప్పారు.

స్వాతంత్ర్యోద్యమంలో నిర్వహించినట్టి విశిష్టపాత్రనే జర్నలిస్టు నేడు కూడా నిర్వహించి, దేశసమగ్రతనూ, స్వాతంత్ర్యాన్ని కాపాడగలదన్న విశ్వాసాన్ని న్యాయమూర్తి వ్యక్తపరిచారు.

భారతదేశం స్వతసిద్ధంగా శాంతి కాముకదేశం. అదేపనిగా సరిహద్దుల ఉల్లంఘనజరుగుతూ వుండటంచేత గత్యంతరంలేక సాయుధరక్షణకు పూనుకొనవలసివచ్చింది: శత్రువులను ఎదుర్కొనవలసివచ్చిందిఅని శ్రీ రాజు వివరించారు. ఎన్నిత్యాగాలనైనా చేసి, దేశసమగ్రతనూ, స్వాతంత్ర్యాన్ని రక్షించాలని; అవసరమైతే దేనినైనా త్యాగంచేయుటకు సిద్ధపడాలని న్యాయమూర్తి హెచ్చరించారు.

జర్నలిస్టులకు మంత్రి శ్రీ గురుమూర్తి విజ్ఞప్తి

దేశం నేడు ఎదుర్కొనవలసిన విపత్కర పరిస్థితులలో, జర్నలిస్టులు, ప్రజలు తమబాధ్యతలను గుర్తించేట్లు చేయుచేగాక, రానున్న ప్రమాదాలను గూర్చి వారిని హెచ్చరించవలసిన అవసరము ఎంతైనా వున్నదని, రాష్ట్ర సమాచార శాఖామంత్రి శ్రీ గురుమూర్తి హెచ్చరించారు. అవసరమయితే, సుదీర్ఘపోరాటానికి, అవధులు లేనిత్యాగాలకు ప్రజలను సమాయత్తం చేయవలసిన బాధ్యతకూడా జర్నలిస్టులమీద వున్నదని మంత్రి అన్నారు.

ప్రఖ్యాత జర్నలిస్టు జోసఫ్ పులిట్జర్ ఆదర్శాలను సరణియమనితెలుపుతూ, వర్కింగ్‌జర్నలిస్టుల ఉత్తమ రచనలకు ప్రతియేటా బహుమతులిచ్చే పథకాన్ని కేంద్రం ప్రవేశపెడితే బాగుంటుందని సూచించారు. కారణాంతరాలవల్ల రాష్ట్రప్రభుత్వముఇందుకుపూనుకోలేకపోతేనేమి కూడా వీరన్నారు.

భారత జర్నలిస్టులు అన్నిరంగాలలోనూ ఆదర్శప్రాయంగా పనిచేస్తున్నవారికి శ్రమకు తగిన ఫలితం లభించటము లేదని కూడా వీరన్నారు.

ప్రస్తుత పరిస్థితుల్లో చిన్న పత్రికలకూ ప్రాధాన్య మున్నదని, వాటి ఆర్థికస్థోమతను బట్టిశాక, అది ప్రచారయోగ్య పరిధి, ఆ ప్రాంతంలో దాని పలుకుబడినిబట్టి, వీటిశక్తిని అంచనా వేయాలని మంత్రి అన్నారు. చిన్న పత్రికలు, గొలుసుపత్రికా కూటమితోటిపోటీలోతట్టుకొని నిలువగలవన్న ఆశాభావాన్ని మంత్రి వ్యక్తంచేశారు. పత్రికా రంగంలో గుత్తపారీ విధానం అభివృద్ధి కాకుండా చూడాలంటే చిన్నపత్రికలు సత్వరం స్థిరపడేట్లు చేయాలని శ్రీగురుమూర్తి అన్నారు.

అధ్యక్షులు శ్రీ బెనర్జీ ప్రసంగము

యుద్ధరంగాలలో జరుగుతున్న పరిణామాలకు యెప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తూ, అత్యవసర పరిస్థితులలో ప్రజల మనస్థయిర్యాన్ని కాపాడవలసిన గురుతర బాధ్యత జర్నలిస్టుల మీద ఉన్నదని, మహాసభకు అధ్యక్షత వహించిన శ్రీ ఎ. సి. బెనర్జీ వివరించారు. అఖిల భారత వర్కింగు జర్నలిస్టుల ఫెడరేషన్‌కు కూడా వీరేఅధ్యక్షులు.

జర్నలిస్టు వార్తను యథాతథంగా రిపోర్టుచేయాలేగాక, జాతీయ లక్ష్యాలకు అనుగుణముగా ప్రజలను కార్యోన్ముఖులను చేసేట్లు చూడాలన్నారు. యుద్ధవార్తలయాథార్థ్యాన్ని విగ్రహముతో ప్రజలకు తెలుపుటే కాక, విశ్వాసాన్ని, ధయిర్యాన్ని కూడా వారిలో పెంపొందేట్లు వార్తలను రిపోర్టుచేయాలని వీరు వివరించారు.

పత్రికేయుల రెండవ వేతనాల బోర్డు పనిని ఉటంకిస్తూ, శ్రీ బెనర్జీ తన పనిని అది పన్నెండు సంవత్సర ప్రారంభానికి కూడా పూర్తి చేయగల ఆశలు కనుపించడము లేదన్నారు. ఇంతకు పూర్వము వేతనాలబోర్డు ప్రకటించిన తాత్కాలిక సహాయం అత్యల్పమని, వెంటనే రెండవసారి తాత్కాలిక సహాయాన్ని ప్ర

ప్రేక్షకులకు గమనిక
రేపటినుండి ఆటల వేళలు:

ప్రభాత్ హైదరాబాద్ — ప్యారడైజ్ సికింద్రాబాద్

ఉ॥ 11-30, 2-30, 6-30

రాజలక్ష్మి ప్రొడక్షన్స్:

వీరాభిమన్యు

నిర్మాత సుందర్‌లాల్ నహాతా-డూండి
దర్శకత్వం: వి. మధుసూదనరావు
సంగీతం: కె. వి. మహాదేవన్
తా॥ ఎన్. టి. రామారావు, శోభన్‌బాబు, కాంచన.

ప్రభాత్-హైదరాబాద్ నేడు: 12-15, 4-00, 7-45
ప్యారడైజ్-సికింద్రాబాద్ నేడు: 1-00, 4-45, 8-15

మరియు రాజరాజేశ్వరి వరంగల్ — సుందర్ ఖమ్మంపెట్టు — రమేశ్ నిజామాబాద్



విజయవంతమైన 6వ సంయుక్త వారం
ఆటం, హైడ్రోజన్ బాంబువంటి మహోజ్వల మహాభారత గాథ.

ఎ. జి. ఫిల్మ్స్:

* మహాభారత్ *

(ఈస్ట్‌మన్ కలర్)

తా: ప్రదీప్‌కుమార్, పద్మిని, దారాసింగ్, అభిభట్టాచార్య, మన్‌హర్ దేశాయ్, జీవన్.

దర్శకత్వం: బాబూభాయ్‌మిస్త్రీ — సంగీతం: చిత్రగుప్త — పాటలు: భరత్‌వ్యాస్

అశోక్ హైదరాబాద్ ఆటలు: 1-30, 4-45, 8-00
అలంకార్ సికింద్రాబాద్ ఆటలు: 12-30, 3-30, 6-30

మరియు రీగల్—వరంగల్

—విజయా రిలీజ్

2వ వారం
ప్రపంచ ఖ్యాతిగాంచిన అమెరికాలోని నృత్య సంగీతంతో ఆనందించండి....

అమెరికా బై నైట్

(ఈస్ట్‌మన్ కలర్, పనోరమాటిక్ స్క్రీన్)
(పరోక్షులకు మాత్రమే)

జమ్‌ఖుద్ మహల్ (పూర్తి పరికరాలతో), హైదరాబాద్

ప్రేక్షకులు ఆటల వేళలలోని మార్పును గమనించగలరు.
రోజు 3 ఆటలు: 3-00, 6-00, 9-00

అద్భుత ఆకర్షణలు
(1) స్ప్రింగ్ టైమ్ ఇన్ హాలెండ్
(2) ఓలో దిరియో గ్రాండే

—హన్సు పిక్చర్స్ రిలీజ్

9వ సంయుక్త వారం
వినోదాత్మకమైన .... దిలీప్‌కుమార్
అందాల రాణి .... వైజయంతిమాల
పూర్తి హాస్యంతో నిండిన వీరి నటనా కౌశల్యాన్ని తిలకించి ఆనందించండి.

ఎస్. ముఖర్జీస్: # లీడర్ టెక్నికలర్, ఫిల్మాలయ స్కోప్

తా: జయంత్, నజీర్‌హుసేన్, మెర్లిన్, మోతిలాల్,
నిర్మాత: ఎస్. ముఖర్జి — దర్శకత్వం: రామ్ ముఖర్జి — సంగీతం: నౌషాద్

నౌరంగ్-హైదరాబాద్ — అజంతా-సికింద్రాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 1-30, 4-45, 8-00

మరియు ప్రకాష్ గుల్బర్గా — హమీద్ వాండెడ్ — విజై లాతూర్

—ధనలక్ష్మి పిక్చర్స్ రిలీజ్

18వ సంయుక్త వారం
కాశ్మీర్ సుందర దృశ్యములతో తీసిన ప్రణయగాథా చిత్రం.
జి. పి. సిప్పీ ఫిల్మ్స్:

మేరెసనమ్

(ఈస్ట్‌మన్ కలర్)

దర్శకత్వం: అమర్‌కుమార్ — సంగీతం: ఓ. పి. నయ్యర్ — లిరిక్స్: మజ్రూ
తా: ఆషాపారేఖ్, విశ్వజిత్, ప్రాణ్, రాజేంద్రనాథ్, ధుమల్, అదలపచదేవ్, నజీర్‌హుసేన్, దేవ్‌కిషన్, ముమ్‌తాజ్.

లిబర్టీ మసీర్‌బాగ్, హైదరాబాద్ — ప్రకాష్ మంగళ్‌హాట్, హైదరాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 1-45, 5-00, 8-15
18-9-966 నుండి: చంద్రకాంత్ (రాయ్‌పూర్)

—శ్రీ బాలాజీ పిక్చర్స్ రిలీజ్

నగరంలో కేంద్ర రక్షణ సంఘస్థాపన

రక్షణనిధికి విరాళాల పరంపర

హైదరాబాద్, సెప్టెంబర్ 11

ప్రజలనుసమైక్యపరచి యుద్ధపరిస్థితుల్ని ఎదుర్కొనడానికి సన్నద్ధం చేయడానికిగాను రాష్ట్రమంత్రి మంత్రి మీర్ అహమ్మద్ అలీఖాన్ అధ్యక్షతన నగర కాంగ్రెసు సంఘ అధ్యక్షుడు శాసనమండలి సభ్యుడు శ్రీ. ఎరసత్యనారాయణ కన్వీనరుగా 54గురు వ్యక్తులుగల నగరరక్షణ సంఘం నోటిఫికేషన్ ఏర్పాటు చేయబడింది.

అన్నిరకముల అభిప్రాయములు గల వారి ప్రతినిధులు ఈ సంఘంలో ఉన్నారు. ఇందులో కొందరు ప్రముఖ సభ్యులు శ్రీయుతులు కార్మిక రవాణా శాఖమంత్రి బి.వి. గురుమూర్తి మేయర్ బి.సరోజినీపుల్లారెడ్డి డిప్యూటి మేయరు సయ్యద్ రహమత్ అలీ శాసనమండలి సభ్యుడు డిప్యూటి స్పీకర్ వానుదేవనాయక్ శాసన సభా సభ్యుడు యం.యం. హ్యాషిమ్ శాసన సభాసభ్యుడు సీతయ్యగుప్తా శాసన సభాసభ్యుడు టి అంజయ్య పార్లమెంటు సభ్యుడు డాక్టర్ జి.యస్. మేల్కోటే శాసనమండలి సభ్యుడు మక్దుం మోహియొద్దిన్ సత్యనారాయణరెడ్డి బ్రదివిపాల్ పిట్టి జి వెంకటస్వామి బి.వి. సుబ్బారాయుడు డాక్టరు రమేష్ గాంధి బి.సుందరరావు శాసనమండలి సభ్యుడు హఫీజ్ అబు యూసఫ్.

రాజా కరన్ ప్రసాద్ ముఖ్యమంత్రి రక్షణనిధి నిమిత్తం వెయ్యిరూపాయల చెక్కును సమర్పించారు.

వ్యక్తిగతంగా సొట్లుగైడ్లు రక్షణనిధికి ప్రోగుచేసిన ద్రవ్యము 1000రూపాయలచెక్కువారి దానిని సొట్లరాష్ట్రకమిషనర్ యస్.యం. పాచ్. నక్వీ గైడ్ల రాష్ట్రకమిషనర్ శ్రీమతి ఐడి.ఆర్ రాంజీ రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ బత్తా నందరెడ్డికి అందజేశారు.

ఇకమీదట రక్షణనిధికి గాను వీరిచే వసూలు చేయబడు ద్రవ్యమును వస్తువులను సొట్లుగైడ్ల సంస్థ ముఖ్యమంత్రికి అప్పుడప్పుడూ అందచేయగలరు.

విద్యార్థుల విరాళాలు

విశ్వవిద్యాలయపు ఆర్ట్సు కామర్సు కళాశాల ఉద్యోగులు విద్యార్థులు ఈ నెల 10తేదీన కాశ్మీరు దినముగా పరిగణించారు.

ఈ సంవత్సరము వారి కార్యక్రమములో చాల పొదుపుచేసి 8000 రూపాయల విరాళము రక్షణనిధికి వారు ఇవ్వనిశ్చయించారు.

సిద్ధిపేట విరాళం

సిద్ధిపేట ప్రభుత్వకళాశాల ఆర్ట్సు అండ్ సైన్సుకళాశాల సిబ్బంది విద్యార్థులు 860 రూపాయల డ్రాఫ్టును కాశ్మీరు సహాయనిధి చైర్మన్ శ్రీమతి ఇందిరాగాంధికి పంపారు

రాష్ట్ర జర్నలిస్టుల విరాళం

భారత వర్కింగ్ జర్నలిస్టుల మహాసభల సందర్భంగా నిన్న రవీంద్రభారతిలో జరిగిన సమావేశమందు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ స్వాగత సంఘం దేశరక్షణనిధికి రు. 500 విరాళం ప్రకటించింది

ఆకాశవాణి సిబ్బంది విరాళం

మాతృభూమికి సేవ చేయాలన్న తమ కృత నిశ్చయాన్ని పునరుద్ఘాటిస్తూ, ఆకాశవాణి హైదరాబాదు కేంద్రము శాఖాకు ఆకాశవాణి క్లబ్ సభ్యులు దీక్షవహించారు. తమ నెలవారి ఆదాయంలో నూటికి రెండు వంతులు జాతీయ రక్షణనిధికి విరాళముగా యివ్వటానికి, సభ్యులందరూ నిర్ణయించారు. అవసరమైనపుడు రక్తదానము చేస్తామని చాలా మంది ముందుకొచ్చారు. ప్రథమ చికిత్సలోనూ, పౌరరక్షణ చర్యలలోనూ శిక్షణ యివ్వటానికి శిక్షణ తరగతులను యేర్పాటు చేయటం జరిగింది.

హైదరాబాదులోని పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్ కార్యాలయం అధికారులు, సిబ్బంది సభ్యులు, జాతీయ రక్షణనిధికి రు. 81లు విరాళంగా ఇచ్చారు.

ఉత్పత్తి హెచ్చింపునకు ఎర్నాకులం ఫ్యాక్టరీ కార్మికుల నిర్ణయం

న్యూఢిల్లీ సెప్టెంబరు 11

పాకిస్తాన్ భారత దేశంపై పెద్ద ఎత్తున దురాక్రమణ జరిపిన ప్రస్తుత విపత్కర పరిస్థితిలో ఉత్పత్తి పెంపొందింప చెయ్యడానికి సర్వవిధాలా హృదయపూర్వకంగా కృషిచేయగలమని ఎర్నాకులం సమీపంలో గల హిందుస్తాన్ యంత్రపరికరాల తయారీ కర్మాగారం కార్మికులు ప్రకటించారు కాశ్మీర్‌లోనూ ఇతర ప్రాంతాలలోనూ ఏ విధమైన కవ్వింపు లేకుండానే అన్యాయంగా అకారణంగా పాకిస్తాన్ దురాక్రమణ జరిపినందుకు తీవ్ర విరసన తెలియజేస్తూ వారు ఒక తీర్మానం ఆమోదించారు.

జీడిపప్పు ఎగుమతి అభివృద్ధి వ్యవహారాల మండలి యుద్ధరంగంలో పాక్ దురాక్రమణను ప్రతిఘటించడానికి తీవ్రపోరాటం జరుపుతున్న మన సైనికులకు బహుమతిగా జీడిపప్పు బంగీలను సంపాలని నిర్ణయించింది.

పాకిస్తాన్ చర్యలకు అనువైన ప్రతీకార చర్యలు

న్యూఢిల్లీ, సెప్టెం 11

భారత దేశంలో ఉన్న పాకిస్తానీయుల ఆస్తిపాస్తులుగానీ, పాకిస్తానీల తరపున నిర్వహిస్తున్న ఆస్తిపాస్తులుగాని తక్షణమే శత్రువుల ఆస్తులను స్వాధీనపరుచుకొనే కస్టోడియన్ స్వాధీనం చేసుకోవాలని నేడు భారత ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. ఈఉత్తర్వు పాకిస్తానీ దౌత్య సంస్థలలో పనిచేసే పాకిస్తానీల ఆస్తులకు వర్తించదు.

పాకిస్తాన్‌లోని భారతీయుల ఆస్తులన్నీ స్వాధీన పరుచుకోవాల్సిందిగా పాకిస్తాన్ ఈపరే ఉత్తర్వు చేసి ఉంది. పాకిస్తాన్ — భారత దేశాలమధ్య ఎగుమతి దిగుమతుల్ని కూడా పాకిస్తాన్ ఈపరే నిషేధించింది.

అదే పద్ధతిని భారత ప్రభుత్వము కూడా పాకిస్తాన్‌కు ఎగుమతి దిగుమతుల్ని నిషేధిస్తూ నేడు ఉత్తర్వులు జారీ చేసింది.

చనిపోయిన సైనికుల కుటుంబాలకు ప్రత్యేక పింఛన్‌లు

న్యూఢిల్లీ సెప్టెంబరు 11

ఆగస్టు 5 తరువాత పాకిస్తాన్‌తో పెరిగిన సరిహద్దు యుద్ధములో చనిపోయిన సైనికుల కుటుంబాలకు ఆ సైనికుల అప్పటికీతములో మూడింట రెండువంతుల మేరకు ప్రత్యేకపింఛను యివ్వబడుతుంది ఈ పింఛను 7 సంవత్సరాలపాటు కొనసాగుతుంది. ఆ పిమ్మట ఈ ప్రత్యేక పింఛనులో సగం చొప్పున చెల్లించబడుతుంది.

యుద్ధములో పూర్తిగా వికలాంగులయి పోయినవారి కుటుంబాలకు కూడా ఇది వర్తిస్తుంది.

భారత వైమానిక వీరులకు వీర పతకాలు

కొత్తఢిల్లీ, సెప్టెంబరు 11

వీరత్వము ప్రదర్శించిన యుద్ధ వైమానికులకు నిన్న రాష్ట్రపతి బహుమతి ప్రదానము చేశారు.

వింగ్ కమాండర్ డబ్ల్యు. యమ్. గుడ్‌మాన్, వింగ్ కమాండర్ పి. పి. సింగ్‌లకు జమ్మూ - కాశ్మీర్, పశ్చిమ పంజాబు ప్రాంతాలలో శత్రు భీకర చర్యలు సాగించి "ఉత్తేజకరమైన నాయకత్వాన్ని, కృత నిశ్చయాన్ని, అసమాన ధైర్యసాహసాలకు ప్రదర్శించినందుకు, రాష్ట్రపతి వీరికి "మహావీర చక్ర" పతకాన్ని ప్రదానము చేశారు.

శత్రువుపై పోరాటములో ధైర్యసాహసాలను ప్రదర్శించిన ఎనిమిది మంది వైమానికులకు "వీర చక్ర" ప్రదానము చేశారు.

జపానులో తుఫానువల్ల తీవ్రనష్టం

టోకియో, సెప్టెంబరు 11

నిన్నటి దినము మధ్య జపాన్ గుండా ఊడ్చుకుపోయిన ఒక తీవ్ర తుఫానువలన 44 గురు మరణించారని, మరి 22 మనుష్యుల జాడతెలియడములేదని, 88 మంది గాయపడ్డారని 'కియోడో' వార్తాసంస్థద్వారా తెలియవచ్చింది.

తుఫానువల్ల 20 ఇండ్లు నాశనమైనాయి 9600 ఇండ్లు వరదలలో మునిగిపోయినాయని కూడా ఈ వార్తా సంస్థ వల్ల తెలియవచ్చింది.

కల్వ సూర్యనారాయణ
ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు
ఫోన్ నెంబరు 42262
11-9-1965

తెల్లజొన్నలు	75-00 80-00
పచ్చజొన్నలు	64-00 66-00
పసుపు	105-00 131-00
పెద్దకందులు	88-00 90-00
ఎర్రకందులు చిన్నవి	78-00 80-25
పెసళ్లు	66-00 72-00
పెసళ్లు పెద్దవి	75-00 75-50
కొత్త మినుములు	61-05 63-05
పాత మినుములు	62-00 63-00
శనగలు	125-00 135-00
ఉలవలు	66-00 68-00
తెల్లం	35-00 55-00
నల్లలు	70-00 74-00
తయిదలు	52-00 55-00
మక్కజొన్నలు	50-00
మిర్చి	150-00 210-00
చింతపండు	170-00 230-00
ఉల్లిగడ్డ	16-00 25-50
గోధుమలు	120-00 130-00
ఎర్రగోధుమలు	105-00 109-00
మక్కగోధుమలు	110-00 117-00
కుసుమలు	82-00 85-00
తెల్లనువ్వులు	150-00 180-00
ఇలాతివారు చిన్నది	131-00 134-00
,, ,, పెద్దది	162-00 165-00
అముదాలు	88-00 92-00
పత్తిగింజలు	60-00 61-00
బొబ్బెర్లు	95-00 96-00

అమృత్‌సర్ మీద మరో 2 విమానాల కూల్చివేత

అమృత్‌సర్, సెప్టెం 11

అమృత్‌సర్ నగరంమీద నేటి ఉదయము 7 గంటలకొకసారి, 9 గంటలకొకసారి పాకిస్తానీ విమానాలు దాడి ప్రయత్నాలు జరిపాయి.

రెండు విమానాలు కూల్చివేయబడినాయి. మరోవిమానం దెబ్బతిని పాకిస్తాన్ వైపు కూలుతూ పోతుండగా కనిపించింది.

శాతవాహనచరిత్ర నాటి చిత్రఖండం

పార్లమెంటు భవనంలో అలంకరణకు ఉద్దేశం

హైదరాబాద్, సెప్టెంబరు 11

హైదరాబాద్ ప్రముఖ చిత్రకారుడు శ్రీ సయీద్ లిస్ అహమ్మద్ దాదాపు 5 సంవత్సరములు కృషిచేసి 12 అడుగుల ఎత్తు నాల్గుఅడుగుల వెడల్పుగల ఆంధ్రశాతవాహనచరిత్ర ఘట్టములను చిత్రఖండాన్ని తయారుచేశారు.

ఇది న్యూఢిల్లీ పార్లమెంటు భవనములో అలంకరించబడుతుంది. భద్రముగా ప్యాక్ చేసి దీనిని రైలుద్వారా న్యూఢిల్లీకి పంపారు. కేంద్ర ప్రభుత్వం ఈ చిత్రకారుని న్యూఢిల్లీకి ఆహ్వానించింది.

ఈ చిత్రము రెండవ శతాబ్దమునకు సంబంధించిన గౌతమీపుత్ర శాతకర్ణి రుద్రదమనిఅను ఇద్దరు ప్రముఖ ఆంధ్ర రాజుల పరిపాలనను స్ఫటికరిస్తుంది.

బోయిన్‌పల్లి రోడ్ బంద్

సికింద్రాబాద్, సెప్టెం 11

సికింద్రాబాద్ కంటోన్మెంటులో మైదాన్ రోడ్డు (కాపర్సు లైన్సు) కు పామ్‌రోడ్డుకు మధ్య వుండు బోయిన్‌పల్లి రోడ్డు భాగం ఈనెల 18 వ తేదీ నుండి రాకపోకలకు మూసివేయబడుతుంది. రాకపోకలు మైదాన్ రోడ్డు, ఆర్‌ఎన్‌డ్ రోడ్డు తరైపురా రోడ్డుల ద్వారా జరుగుతాయి.

నమ్మకమైన చికిత్స
బొల్లి మరియు కుష్టు
సంప్రదించండి లేక వ్రాయండి:
నాజు స్టోర్స్
పంజాబ్ కేసరి ఎదుట
పబ్లిక్ గార్డెన్ రోడ్,
హైదరాబాద్

కమల్-హైదరాబాద్
రేపటినుండి ప్రతిరోజు
9-30కు ఉ॥ ఆటలు:
దొంగనోట్లు
(తెలుగు)
తా. ఎమ్. జి. ఆర్.,
బి. సరోజాదేవి.

7 వ సంయుక్త వారం
మీ కుటుంబాని కంతకు వినోదాన్నిచ్చే అత్యుత్తమ కుటుంబగాథా చిత్రం
గంగా చిత్రా సమర్పించు:
చాంద్ ఔర్ సూరజ్

తా: అశోక్‌కుమార్, ధర్మేంద్ర, నిరూపారాయ్, తనూజ, ధుమల్, సజ్జన్, అనిత్‌సేన్, జానీవిస్కీ, మధుమతి.
నిర్మాత, దర్శకుడు
దులాల్ గుహ
సంగీతం:
సలీల్ చౌధరి
రాయల్-హైదరాబాద్
ప్రేక్షకులు ఆటల వేళలు మార్పు గమనించగలరు.
ఆటలు: 1-45, 5-00, 8-15
-శ్రీ సిటీ కార్పొరేషన్ రిలీజ్

నేడే చూడండి!

మమతలు
నిర్మాత టి.వి.సుబ్బారావు బంధువు కె.ప్రత్యగాత్మ
నవయుగ విడుదల

ప్రేక్షకులు ఆటల వేళలలోని మార్పుల గమనించగలరు.

దీపక్	నటరాజ్
మ్యాట్నీ ఆట 12-15	మ్యాట్నీ ఆట 1-00
సాయంత్రం ఆట 4-00	సాయంత్రంఆట 4-30
రాత్రి ఆట 7-45	రాత్రి ఆట 8-00

మరియు రామా-వరంగల్ పిక్చర్ ప్యాలెస్-నిజామాబాద్

ప్రేక్షకులు ఆటల వేళలలోని మార్పుల గమనించగలరు.
ఉ॥ 10-15, 1-30, 4-45, 8-00

శ్రీనివాస్ మూవీస్

సంగీతప్రియ సినాయి

ఈస్ట్‌మన్‌కలర్‌లో నిర్మించిన తొలి తెలుగు అపరాధపరిశోధక చిత్రం
దర్శకుడు: దాదామిరాసి
నిర్మాతలు: సూరవరపు భాస్కరరావు, యర్రాకన్నయ్య
సెప్టెంబరు విడుదల

తా: శివాజీగణేశన్, బి. సరోజాదేవి, జానకి.

కమల్ హైదరాబాద్ — రాజేశ్వర్ సికింద్రాబాద్
నేడు 4 ఆటలు: 10-15, 1-30, 4-45, 8-00.
మరియు లక్ష్మి-వరంగల్

51 (సోలో రోజు)
పద్మనాభం సమర్పించు రేఖా అండ్ మురళి అర్పు!

* దేవత * (తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు, సావిత్రి, పద్మశ్రీ వాగయ్య, నిర్మల, పద్మనాభం, గీతాంజలి, మాస్టర్ మురళి ఝాన్సీ రి జాగ్, కంగర.

సాగర్-హైదరాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 12-30, 4-15, 8-00. —వాణి రిలీజ్

నేటి రాత్రి నేటి రాత్రి

మీకు, మీ కుటుంబాలకు చక్కని సందేశాన్నిచ్చే మహత్తర కుటుంబగాథా చిత్రం

గోకుల్ ఆర్ట్ థియేటర్స్:

విశాల హృదయాలు

(తెలుగు)

తారాగణం:

* ఎన్.టి. రామారావు
* కృష్ణకుమారి
* గుమ్మడి
* నాగయ్య
* హేమలత
* రేలంగి
* గిరిజ
* నాగభూషణం
* చలం
* నూతననటి చంద్రికళ

నిర్మాత: డి. కృష్ణమూర్తి

దర్శకత్వం: బి. ఎస్. నారాయణ

సంగీతం: టి. వి. రాజు

దిల్‌షాద్ - హైదరాబాద్ అంజలి - సికింద్రాబాద్

వేళల మార్పు గమనించండి:

నేడు 4 ఆటలు. ఉదయం ఆట	....	8-30
మ్యాట్నీ ఆట	....	12-15
సాయంత్రం ఆట	....	4-00
రాత్రి ఆట	....	7-45

రేపటినుండి ప్రతిరోజు 3 ఆటలు:

ఉదయం ఆట	....	10-30
మ్యాట్నీ ఆట	....	2-30
సాయంత్రం ఆట	....	6-30

మరియు శ్రీనివాస్ — వరంగల్ అశోక్ — నిజామాబాద్

—ఈస్టిండియా రిలీజ్

నేటి రాత్రి నేటి రాత్రి

శ్రావ్యమైన సంగీతం, కన్నుల పండువైన ప్రణయ సన్నివేశాలతో ఒడలు పులకింపజేయు సాహస కృత్యములతో ముప్పురిగొన్న చిత్రం.

వీపుల్ పిక్చర్స్ వారి:

ది అడ్వెంచర్స్ ఆఫ్ రాబిన్‌హుడ్ అండ్ బండిట్స్

(ఈస్ట్‌మన్ కలర్) (హిందీ)

తా: ప్రశాంత్, పర్వీన్ చౌధరి, నిలోఫర్, భగవాన్.

దర్శకత్వం: బి. జె. పటేల్

సంగీతం: జి. ఎస్. కోహ్లీ

బసంత్ హైదరాబాద్

మినర్వా సికింద్రాబాద్

ఆషా కాలిబండ, హైదరాబాద్

ఆషాలో స్త్రీలకు ప్రత్యేక స్థలంగలదు.

అన్ని థియేటర్లు నేడు 4 ఆటలు:

ఉదయం ఆట	11-30
మ్యాట్నీ ఆట	2-30
సాయంత్రం ఆట	5-30
రాత్రి ఆట	8-15

—ధనంజయ పిక్చర్స్ రిలీజ్

పాకిస్తాన్ పారాట్రూపర్లతో గ్రామస్థుల వీరోచిత పోరాటం

కపూర్తాలా, సెప్టెంబరు 11

ఇక్కడికి రెండు మైళ్ళ దూరాన ఉన్న బాబర్ జీ, నర్‌పూర్ గ్రామస్థులు నేడు ఆ ప్రాంతాలలో దించబడిన 5 మంది పాకిస్తానీ పారాట్రూపర్లతో హోరాహోరిన పోరాడారు.

ఈపాక్ పారాట్రూపర్‌లవద్ద స్టెన్ గనులు ఉన్నాయి. అయినా గ్రామ ప్రజలు ధైర్య సాహసాలతో పోరాడి వారిని హతమార్చారు. ఈ సంఘర్షణలో ఇద్దరు గ్రామస్తులు చనిపోయారు. ఒకనికి తీవ్రగాయాలు తగిలాయి.

పారాట్రూపర్లు స్టెన్ గనులతో వరుసగా కాల్పులు జరుపుతున్న గ్రామ ప్రజలు ముందుకు చొచ్చుకొని వాళ్ళు దాగి ఉన్న చేలమధ్యకు దాడి చేశారు. వీళ్ళదగ్గర చిన్నతుపాకులు, కృపాణ్ అనే కత్తులు మాత్రమే ఉన్నాయి.

ఆతర్వాత ఘర్షణ ఆగిపోయినాక డిప్యూటీ కమీషనర్ మరణించిన గ్రామస్థుల కుటుంబాలకు ధనసహాయం ప్రకటించారు. ఈ పారాట్రూపర్ల దగ్గరనుండి అమెరికన్ మార్కు ఉన్న ఆయుధాలను మందుగుండు సామగ్రిని కూడా గ్రామస్థులు స్వాధీనము చేసుకున్నారు.

శ్రీనగరు విమానాశ్రయంపై పాక్ జెట్‌లు

శ్రీనగర్, సెప్టెంబరు 11

నేడు శ్రీనగర్ విమానాశ్రయంపై రెండు పాకిస్తానీ సబ్‌సోనిక్ జెట్ విమానాలు దాడి చేయడానికి విఫల ప్రయత్నము చేశాయి. ఈవిమానాలను మన విమాన విధ్వంసక శతఘ్నులు వెనక్కి తరలి కొట్టాయి.

వెనక్కి వెళ్ళుతూ ఆపాక్ జెట్ విమానాలు శ్రీనగరుకు ఈశాన్య దిశకు ఉన్న భారతీయ గ్రామముపై గుళ్ళవర్షము కురిపించాయి. కొందరు గ్రామస్థులు గాయపడినారు. కొన్ని ఇళ్ళు దగ్ధమై పోయాయి.

పాక్ పారాట్రూపర్ల అరెస్టు

చండీగఢ్, సెప్టెంబరు 11

గత 24 గంటలలో జలంధర్, లుధియానా, గురుదాస్‌పూర్ జిల్లాలలో మన రక్షణ దళాలు అధిక సంఖ్యలో పాకిస్తానీ పారాట్రూపర్లను బంధించినట్లు అధికార ప్రతినిధి వెల్లడించారు. ఈ పారాట్రూపర్ల ఆచూకీ తెలియజేసి వారిని బంధించడములో గ్రామ ప్రజలు ఎంతగానో సహాయపడినారని ప్రతినిధి వివరించారు.

7 పాక్ రేంజర్ల హతం

జైసల్‌మేర్, సెప్టెం 11

జైసల్‌మేర్ జిల్లాలోని సరిహద్దు గ్రామం ఖుట్టోవాల దగ్గర గత గురువారంనాడు పాకిస్తాన్ సాయుధ ఒంటెల దళం, జిల్లా సాయుధ పోలీసుల మధ్య 7 గంటల పాటు సాగిన సంకుల సమరంలో 7 గురు పాక్ రేంజరులు, ఒక ప్లాటూన్ కమాండర్ అఫ్జల్ ఖాన్‌తోపాటు కాల్చివేయబడినారు

కాశ్మీర్ వివాదాలలో మధ్యవర్తిత్వము నెరపుటకు కోసిగిన్ సంసిద్ధత

శ్రీ శాస్త్రి, అయూబ్‌లకు వ్రాసిన జాబులో కోసిగిన్ సూచన

మాస్కో, సెప్టెంబరు 11

కాల్పులు విరమించమని విజ్ఞప్తి చేస్తూ, సోవియట్ ప్రధాని అలెక్సీ కోసిగిన్, భారత, పాకిస్తాన్ ప్రభుత్వ నాయకులకు వ్రాసిన జాబులు అధికారికంగా విడుదల చేశారు. కోసిగిన్ ఉభయనాయకులకూ ఒకేరకమైన జాబులు వ్రాశారు.

ఉపయోగకరముగా ఉంటుందనుకుంటే, తాను మధ్యవర్తిత్వము నెరపగలమని రెండుఉభయులకు సూచించారు.

కోసిగిన్ జాబును పత్రికలకు విడుదల చేసిన విదేశాంగశాఖ అధికారి శ్రీశాస్త్రిగాని, అయూబ్‌గాని సమాధానం వ్రాశారా అని పత్రికా ప్రతినిధులడిగిన ప్రశ్నకు 'నాకు తెలియదు' అని సమాధానంచెప్పారు.

మరో ప్రశ్నకు సమాధానంచెబుతూ ఈ అధికార ప్రతినిధి సోవియట్ మధ్యవర్తిత్వ వార్తానం ఇంకా అలాగే వుందన్నారు. వెనుకటితో చెప్పినమాట ఇప్పుడు కాగితం మీదకు ఎక్కించారన్నారు.

భారత దేశం కాశ్మీరును అరగించుకోలేక పోయిందట!

పలుసార్లుదురాక్రమణకుదిగినట్లు ఉఢాంటుకు అయూబ్‌ఖాన్ ఫిర్యాదు

రావల్పిండి, సెప్టెంబరు 11

పాకిస్తాన్ అధ్యక్షులు అయూబ్ ఖాన్‌తోనూ, విదేశాంగమంత్రి భుట్టోతోనూ తాము జరిపిన సంప్రదింపులు సాధించిందేమీ లేకపోయినప్పటికి, ఉపయోగకరముగానే ఉన్నాయని ఐక్యరాజ్యసమితి అధ్యక్షులు ఉఢాంట్ అన్నారు.

ఉఢాంట్ సమస్యా పరిష్కారానికి నూతన ప్రతిపాదనలను వేటినీ చేయలేదని, భద్రతాసమితి తీర్మానాన్ని కాల్పుల విరమణకు అమ్మజూపారని పాకిస్తాన్ అధికార ప్రతినిధి ఒకరు అన్నారు.

ఐక్యరాజ్య సమితి చర్చావేదికగా తప్ప శాంతిపరిరక్షకురాలుగా అభివృద్ధి చెందలేదని విదేశాంగ మంత్రి భుట్టోకు ఉఢాంట్ చెప్పినట్లు ఈ అధికార ప్రతినిధి వెల్లడించారు.

పదిహేడు సంవత్సరాలనుండి కాశ్మీరును జీర్ణం చేసుకొనుటకు భారతదేశం ప్రయత్నిస్తున్నదని వివరించి కాశ్మీరులో భారత దేశం దురాక్రమణలు

జంటనగరాల్లో మీ అభిమాన థియేటర్లలో విడుదలకు ఎదురు చూడండి

అలయ ఫిలిమ్స్:

* వీలునామా *

తా॥ జగ్గయ్య, కృష్ణకుమారి, పద్మనాభం, ప్రభాకరరెడ్డి, గీతాంజలి.

దర్శకత్వం: హేమాంబరధరరావు

సంగీతం: కోదండపాణి

నిర్మాతలు: ఎం. కె. రెడ్డి టి. వి. రెడ్డి

—వాణి రిలీజ్

Edited Printed and published by N. Narothm Reddy M. A. for the Golkonda Publications Ltd at Golkonda Printing Press, Hyderabad (A. P.)

ఐక్యరాజ్యసమితి శాంతి సేనల రాకకు అంగీకరించం

ప్రస్తుతం భారత సైనికులున్నదే కాల్పుల విరమణరేఖగాపరిగణించాలనిసాదిఖ్ స్పష్టీకరణ

శ్రీనగర్, సెప్టెంబరు 11

ఐక్యరాజ్యసమితి శాంతి సేనలను కాశ్మీరులోఉంచాలన్న ప్రతిపాదన ఏ రూపములో వచ్చినా భారత దేశము అంగీకరించదని కాశ్మీరు ముఖ్యమంత్రి సాదిఖ్ నేడు స్పష్టము చేశారు.

కాశ్మీరుకు ఐక్యరాజ్య సమితి సేవలను పంపే ప్రతిపాదన జూలైపట్టిన పాత సూచనేనని, దాన్ని భారతదేశం ఎన్నడో వ్యతిరేకించిందని సాదిఖ్ పత్రికా ప్రతినిధులకు వివరించారు.

"విదేశీసేనలు, అవి ఏదేశానివైనా ఎలా వచ్చినా, భారత భూభాగంలో అడుగిడటాన్ని మేము సహించము" అని కాశ్మీరు ముఖ్యమంత్రి ప్రకటించారు.

కాల్పుల విరమణను ప్రస్తావించి, భారత దేశములో భాగమైన కాశ్మీరులో ఇది పరిమితము కాదన్నారు. భారత దేశము యుద్ధములో దిగేట్లు చేసింది పాకిస్తానే కనుక, కాల్పుల విరమణ అంటూ ఒకటి అమల్లోకివస్తే ప్రస్తుతము భారత సేనలున్న స్థానాలనే కాల్పుల విరమణరేఖగా యోచించి, అమలు జరుపవలని ఉంటుందని కాశ్మీరు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

ఆరిపిందంటూ ఈ పెద్ద పట్టిక నొకదానిని ఉఢాంట్‌కు అయూబ్‌ఖాన్ ఇచ్చినట్లు కూడా ఈ ప్రతినిధి వెల్లడించారు.

సర్వే ఆఫ్ ఇండియా

డైరెక్టర్, దక్కన్ సర్కిల్, సర్వే ఆఫ్ ఇండియా పోస్టుబాక్స్ నెం, 807,8-6-222 హిమాయత్‌నగర్, హైదరాబాద్-29 (ఆం. ప్ర.) వారు దిగువ నుదాహరించిన పదవులకు 30-9-1965 వరకు షెడ్యూల్డు జాతులనుండి దరఖాస్తులు కోరుచున్నారు. అన్ని పదవులు ఖాయపరైన ప్రాస్పెక్టసులతో శాశ్వతమైనవి.

(ఎ) టైప్ "బి" 4 టోపో టయిపిస్ (డ్రిమన్) పూర్తి వేతనం నెలకు రు. 120/- మామూలుగా 3తరగతాలం ఒక సంవత్సరం: వర్గీకరణ తర్వాత వేతనం స్కేలులో నిర్ణయించబడును. రు. 110-8-181-4-155-ఇబి- 4-175-5-180 మరియు మామూలు అలవెన్సులు: అవశ్యకమైన యోగ్యతలు మెట్రిక్యులేషన్ లేక సమానమైన పరీక్ష ప్యాసయి వుండవలెను. కోరబడినది, హిందీ భాషా జ్ఞానం వయస్సు 1-1-65 కు 18-30 సం॥ మధ్యవయస్సు.

(బి) ఒక గుమాస్తా, లోవర్ డివిజన్: వేతనం: రు: 110-8-181-4-155- ఇబి-4-175-5-180 మరియు మామూలు అలవెన్సులు: అవశ్యకమైన యోగ్యతలు: మెట్రిక్యులేషన్ లేక సమానమైన పరీక్ష ప్యాసయి వుండవలెను. కోరబడినది: హిందీ, ఇంగ్లీషు భాషాజ్ఞానం మరియు హిందీ టైపింగ్ ఎన్నికయిన అభ్యర్థి నియామకం సమయమునకు ఇంగ్లీషు టైప్ రైటింగ్‌లో నిమిషానికి 30 పదముల వేగం కలిగి యుండనియెడల అట్టి దానిని పొంది యుండవలెను. లేనియెడల వేతనపు స్కేలులో ఇంక్రిమెంటు లేక గ్రేడ్‌లో భావపదమునకు అర్హుడు కాడు. వయస్సు: 1-1-65 కు 18, 26 సం॥ల మధ్య వయస్సు:

(సి) ఒక ఎమ్. టి. డ్రైవర్: వేతనం: 110-8-181-4-189 మరియు మామూలు అలవెన్సులు, అవశ్యకమైన యోగ్యతలు: విరుద్ధమైన ఎంట్రీలేకుండా భారీ మరియు తేలిక వాహనముల డ్రైవింగ్ లైసెన్సు తప్పనిసరిగా పొంది యుండవలెను. వివిధ ప్రాంతములలో భారీ వాహనముల డ్రైవింగ్‌లో తగినంత అనుభవంకలిగి యుండవలెను, డ్రైవింగ్ నిబంధనలు ట్రాఫిక్ గుర్తులు, రెగ్యులేషన్స్ తెలిసి తన వాహనమును నిర్వహించగలిగి, పెట్రోల్‌తో నడిపే వాహనముల యొక్క ప్రాథమిక మెకానిజం కొద్దిపాటి రిపేర్లు చేయగలిగిన స్థోమత కొద్దిపాటి సర్దుబాట్లు చేయగలిగి యుండవలెను. కోరబడినవి. 8 వ తరగతి ప్యాసు రిపేరింగ్ వర్క్‌షాప్/గ్యారేజీలో రిపేరింగ్‌లో కొంత అనుభవం: వయస్సు 1-1-1965 కు 18 మరియు 88 సం॥ల వయస్సు వుండవలెను.

కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వములనుండి తీసివేయబడిన, తూర్పుపాకిస్తాన్ శరణార్థులకు నిబంధనల ప్రకారం ఉన్నత వయఃపరిమితి సడలి పుగలదు. పరీక్ష, ఇంటర్‌వ్యూ, తేదీలు, ప్రదేశములు అభ్యర్థులకు వ్యక్తిగతముగా తెల్పబడును నియామకంలో హైదరాబాద్ నందు చేయబడును. అయితే సంబంధిత సర్వే యూనిట్లతో యాక్టివ్ మిలిటరీ సర్వీసుతోసహా ఇండియాలో ఎక్కడైన సర్వీసు చేయవలసి యుండును. ఇంటర్‌వ్యూ, పరీక్షకు పిలువబడిన అభ్యర్థులకు నిబంధనల ప్రకారం తమ నివాసపు మామూలు ప్రదేశం నుండి లేక వారు ఎక్కడనుండి ప్రయాణం చేసి యున్నారో ఇంటర్‌వ్యూ ప్రదేశానికి ఏది దగ్గరగావుంటే అక్కడి నుండి మళ్ళీ అదేస్టేషన్‌కు తిరుగు ప్రయాణమునకు 75 కిలోమీటర్ల దూరమునకంటె ఎక్కువవున్నప్పుడు, సగము రసీదులు, ఐస్సుటికెట్లు చూపించిన సెకండ్ 8 వ తరగతి రైల్ ఫేర్ (ఫ్లాట్‌నింబర్) బస్ ఫేర్ లేక రోడ్ మైలేజీ చెల్లించబడును. ప్రథమ నియామకమునకు ప్రయాణపుఖర్చులు లేవు. దరఖాస్తులలో, వయస్సు: యోగ్యతలు: పేర్కొనుచు మరియు షెడ్యూల్డుజాతి సర్టిఫికెట్ ఒరిజినల్ లేక రూఢిపరచు జాపీని జతపరుచవలెను.

DA-25(54)/65

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ టెండర్ నోటీసు

తేది: 10-9-65

దిగువ నుదాహరించిన పనులకు హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ రిజిస్టర్డు కంట్రాక్టర్ల నుండి సీల్డుటెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు కమీషనర్‌కు అడ్రసుచేస్తూ దిగువ సంతకంచేసిన వారికి 20-9-1965 సా॥ 4-00 గం. లోపు అందజేయవలెను. టెండర్లు అదేరోజు సా॥ 4-30 కు తెరువబడును. ఉద్దేశ్యంగల కంట్రాక్టర్లు టెండర్ ఫారములకొరకు 18-9-65 లోపు సిటీ ఇంజనీర్‌కు వ్రాతపూర్వకంగా దరఖాస్తులు పంపవలెను.

టెండర్లు స్పష్టంగా అర్థమయ్యేట్లు వ్రాయాలి. తక్కువ టెండర్లు అంగీకరించుటకు మున్సిపల్ కమీషనర్ బద్ధుడుకాడు. టెండర్ షెడ్యూళ్ళు మున్సిపల్ కార్పొరేషన్ ప్రజారోగ్యశాఖనుండి పొందవచ్చును. టెండర్ వెంట ఇన్‌కంటాక్స్ క్లియరన్స్ సర్టిఫికెట్లు జతపరుచవలెను,

స. సం.	పని పేరు	అంచనా మొత్తం	ధరావతు	పూర్తి చేయవలసిన గడువు
			2½%	
		రు.	రు.	
1.	మోహన్‌నగర్‌లోని మహేశ్వర్ ఇంటి నెం. 1-7-808 నుండి 894 వరకు అస్ఫాల్టురోడ్ నిర్మాణం.	13,000/-	375/-	3 నెలలు
2.	జామ్మేరాత్‌బజార్ శాలిమండిలో సిసి రోడ్ నిర్మాణం.	13,000/-	300/-	,,
3.	అడిక్‌మెట్‌లో ఇంటి నెం.1-9-641 నుండి 441 వరకు అస్ఫాల్టు రోడ్ నిర్మాణం.	10,000/-	250/-	,,
4.	గోషామహల్ మోజంషాహిలోని 1వ లైనులో సిసి రోడ్ నిర్మాణం.	10,000/-	250/-	,,
5.	ధూల్‌పేట్‌లో ఇంటి నెం. 14-10-1078 నుండి 1122 వరకు సి. సి. రోడ్ నిర్మాణం.	9,660/-	242/-	,,
6.	అఫ్జల్‌గంజ్ విఠోబామందిర్‌లో ఇంటి నెం. 15-4-125 నుండి ప్రస్తుతమువున్న సిసి రోడ్ వరకు సి. సి. రోడ్ నిర్మాణం.	8,500/-	212/-	,,
7.	రామ్‌కోట్ మిల్క్ బార్ నుండి సుల్తాన్‌బజార్ మహాకాళి గుడి వైపుకు సిసి రోడ్ విస్తరణ.	8,000/-	2,00/-	,,
8	జమిస్తాన్‌పూర్ అహమద్ మొయిన్ హోటల్‌కు పశాన్‌బస్తీలో అస్ఫాల్టు రోడ్ నిర్మాణం.	7,000/-	175/-	,,
9.	దూద్‌బౌలిలో నర్సింగ్‌ఖాన్ గుడి వద్ద సిసి రోడ్ నిర్మాణం.	6,100/-	152/-	,,
10.	చంచల్‌గూడలో ఇంటి నెం.16-8-898 నుండి 757 వరకు సిసి రోడ్ వేయుట.	6,100/-	150/-	,,
11.	మొగల్‌పురాలో ఫైర్ స్టేషన్ నుండి కట్టాతలాబ్ వైపు సిసి రోడ్ నిర్మాణం.	5,000/-	125/-	2 నెలలు
12.	చౌక్ మైదాన్‌ఖాన్ మొగల్‌పుర ఏ ఆర్. పి. హౌస్ నుండి సి. సి. రోడ్ నిర్మాణం.	5,000/-	125/-	,,
13.	హుస్సేనిఆలంలో జలాల్‌కుదా నుండి ఇంటి నెం. 20-8-814 వరకు సి సి. రోడ్ నిర్మాణం.	5,000/-	125/-	,,
14.	వల్లకుంట భూమయ్య సందులో సిసి రోడ్ నిర్మాణం.	5,000/-	125/-	,,
15.	చిక్కడపల్లి వద్ద కలిపేరోడ్‌కు సి. సి. రోడ్ నిర్మాణం.	5,000/-	125/-	,,
16.	జాంబాగ్‌లో లక్ష్మీఖాన్ సందులో ఇంటి నెం. 5-2-679 నుండి 672 వరకు సిసి రోడ్ నిర్మాణం.	5,000/-	125/-	,,
17	గాంధీబజార్‌లో ఇంటి నెం.21-7-45 నుండి 52 వరకు సిసి రోడ్ నిర్మాణం పాలాద్‌రాయి వరుచుట.	4,600/-	115/-	,,
18.	బేగంబజార్‌లో ఇంటి నెం. 15-6-482 వద్ద సిసిరోడ్ నిర్మాణం.	4,580/-	114/-	,,
19	హిమాయత్‌నగర్‌లో ఇంటి నెం. 8-6-718 దగ్గర సిసిరోడ్ నిర్మాణం.	4,500/-	112/-	,,
20.	గాంధీబజార్, కమలా రోడ్లలో సి.సి బ్లాక్ నిర్మాణం.	4,500/-	112/-	,,
21.	గౌలిగూడ, పోరల్ బస్తీలో సిసిరోడ్ నిర్మాణం.	4,500/-	112/-	,,
22.	గౌలిగూడ ఖాదర్ బేగ్ సందులో ఇంటి నెం. 5-2-688 నుండి 672 వరకు సి సి. రోడ్ నిర్మాణం.	4,210/-	105/-	,,
23.	హిమాయత్‌నగర్‌లో బేగ్స్ ఇంటి నుండి డాక్టర్ ఎస్ ఆర్. పి. స్వామి ఇంటి వరకు సిసిరోడ్ నిర్మాణం.	4,000/-	100/-	,,
24.	భూలోక్‌పూర్‌లో సి. సి. రోడ్ నిర్మాణం.	3,500/-	88/-	,,
25.	భూలోక్‌పూర్‌లో వై. రాజా ఇంటి వద్ద సి. సి. రోడ్ నిర్మాణం.	3,500/-	88	,,

(డి. గోపాల్‌రెడ్డి బి.ఇ.)

సిటిఇంజనీర్, ఎమ్. సి. హెచ్.